Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 272 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 12 - 6 - 2026


94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**ఢిల్లీ:** వికసిత్ భారత్‌తో పాటు స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను తన ప్రసంగంలో ఆవిష్కరించిన ముఖ్యమంత్రి. ప్రధానమంత్రిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి సమావేశంలో ముందుగా అభినందనలు తెలిపిన సీఎం. సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... పాలసీ పెరాలసిస్ నుంచి గత దశాబ్ద కాలంగా భారత్ పాలసీ గ్రోత్ వైపుగా అడుగులు వేసింది. మోదీ హయాంలో డిజిటల్ ఇండియా, జన్‌ధన్, ఆధార్, యూపీఐ, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు వచ్చాయి. సరళీకరణ, పాలనా సంస్కరణలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లు భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి పరిస్థితులు ఉన్నా భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ అవతరించింది. ప్రధాని మోదీ రూపకల్పన చేసిన వికసిత్ భారత్ 2047కు ఏపీ కూడా స్వర్ణాంధ్ర విజన్‌ను అనుసంధానం చేశాం. అభివృద్ధికి మానవ వనరులే పునాదిగా స్వర్ణాంధ్ర @ 2047 విజన్ రూపకల్పన జరిగింది. పేదరిక నిర్మూలన, నైపుణ్యం, ఉపాధి, నీటి- ఇంధన భద్రత, అగ్రి-టెక్, గ్లోబల్ లాజిస్టిక్స్, డీప్-టెక్ లాంటి 10 సూత్రాలను భాగం చేశాం. ఈ లక్ష్యాలను చేరుకునేందుకు సాంకేతికత, పారదర్శక డేటా డ్రివెన్ పాలనా వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఆర్టీజీఎస్ ద్వారా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను పర్యవేక్షిస్తున్నాం. వాతావరణం, పంటల స్థితిగతులు, భూగర్భ జలాల వంటి 41 రకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో విశ్లేషించి ప్రజలకు సమాచారం ఇస్తున్నాం. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్ ద్వారా ప్రభుత్వ సేవల్ని పారదర్శకంగా ప్రజల ఇంటివద్దనే అందిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో గడచిన 2 ఏళ్లలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. పెట్టుబడుల్ని ఆకర్షించటంలో రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని అదే సమయంలో అస్థిరమైన విధానాలు మేలు చేయవు. అత్యుత్తమ స్థాయి మౌలిక సదుపాయాలు, వేగంగా అనుమతుల జారీ లాంటి స్థిరమైన వాతావరణం కల్పనపై దృష్టి పెట్టాలి. గృహ నిర్మాణం, పారిశుద్ధ్యం, కుళాయి నీరు, వంటగ్యాస్, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ, డీబీటీ లాంటి ప్రజలకు అందించాలన్నదే తమ లక్ష్యం. పీ4 లాంటి కార్యక్రమం ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం. ప్రజల వైద్యారోగ్య పరిరక్షణకు సంజీవని అనే వినూత్న కార్యక్రమం ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్‌తో అనుసంధానించటం ద్వారా ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య రక్షణ అందించటమే లక్ష్యం. యోగా, మెడిటేషన్‌లాంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రజల్లోకి తీసుకెళ్లేలా మానవ వనరుల అభివృద్ధిపై దృష్టిపెట్టాం. విద్యారంగంలో ప్రాథమిక అభ్యాసం నుంచి ఉన్నత విద్య వరకూ సమూల సంస్కరణలు చేపట్టాం. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంతో పాటు ఏఐ ఆధారిత అడాప్టివ్ లెర్నింగ్ వ్యవస్థలతో ఫలితాలను మెరుగు పరుస్తున్నాం. వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ మోడల్ విద్యార్థులు చదువుకుంటూనే నైపుణ్యాలు పొందుతున్నారు. నైపుణ్యం వెబ్ పోర్టల్, పీఎం సేతు ద్వారా ఏఐ, క్వాంటం టెక్నాలజీస్ లాంటి రంగాల్లో యువతను సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5 కంటే తక్కువకు పడిపోవడం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. భవిష్యత్తులో ఆర్థిక, మానవ వనరుల కొరత ఏర్పడకుండా ఏపీలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ రూపొందిస్తున్నాం. దీనిపై జాతీయ స్థాయిలో కార్యాచరణ అవసరం. వికసిత్ భారత్ 2047 రూపకల్పనలో కేంద్ర రాష్ట్రాల మధ్య నిరంతర భాగస్వామ్యం అవసరం. ఈ లక్ష్య సాధనకు నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉంటుంది.

## ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీతో విద్యార్థులకు భవిష్యత్తు నైపుణ్యాలు : సీఎం చంద్రబాబు



**ఢిల్లీ :** ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకు వస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకు వస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో గురువారం జరుగుతున్న నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర @ 2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూళన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు.

**రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దు..**

ఆర్టీజీఎస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'అవేర్' వంటి ప్రిడిక్టివ్ టూల్స్‌తో ఏపీలో సాంకేతిక పాలన కొనసాగిస్తున్నామని సీఎం చంద్ర బాబు వివరించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దని సూచించారు. మౌలిక వసతులు, స్థిరమైన విధానాలపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్రాలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇళ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ సహా 7 ప్రాథమిక అవసరాలు కల్పించడమే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు.

**'ప్రాజెక్ట్ సంజీవని' అమలు..**

సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం మంది.. వెనుకబడిన 20శాతం మందిని ఆదుకునేలా వినూత్న 'P4-MBK 10-20' కార్యక్రమం తీసుకు వచ్చినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో నివారణ ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ హెల్త్ రికార్డుల కోసం 'ప్రాజెక్ట్ సంజీవని' అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసేలా ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ తీసుకు వస్తున్నట్లు వివరించారు.

**సంతానోత్పత్తి రేటు తగ్గడంపై ఆందోళన..**

ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.5 శాతం కంటే తగ్గడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత, వృద్ధాప్య సమస్యలను అధిగమించేందుకు ఏపీలో కొత్త 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకువస్తామని వివరించారు. వికసిత్ భారత్ 2047 సాధన కోసం కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## బీజేపీ ఇప్పుడు ఓటు చోరీ కాదు.. సీటు చోరీ చేస్తోంది : కేసీ వేణుగోపాల్




**ఢిల్లీ :** దేశ సమస్యలు, విద్యావ్యవస్థలో లోపాలపై రానున్న రెండు, మూడు నెలలపాటు దేశవ్యాప్తంగా ఆందోళనలు, ప్రచారాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. దేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలకు ప్రధాని మోదీ వెంటనే సమాధానం చెప్పాలని అన్నారు. మోదీ సర్కార్‌లో ప్రజలు, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయిని ఆరోపించారు. గురువారం ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించారు. మూడు గంటల పాటు సుదీర్ఘంగా ఈ భేటీ కొనసాగింది. ఈ సమావేశంలో చర్చించిన విషయాలపై మీడియాతో కేసీ వేణుగోపాల్ మాట్లాడారు.

**మూడు, నాలుగు రోజుల్లో కార్యాచరణ..**

దేశవ్యాప్త ఆందోళనలు, ప్రచారాలకు సంబంధించి మూడు, నాలుగు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లో పరిస్థితులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారాయని విమర్శించారు. కోర్టు నోటీసు ఆధారంగా చేసుకుని ఎఫ్ఐఆర్ లేకపోయినా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ధ్వజమెత్తారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ పత్రాలు సరిగా నింపకపోయినా ఆ నామినేషన్ అంగీకరించారని ఆగ్రహించారు. లోపాలున్నా బీజేపీ అభ్యర్థి నామినేషన్ స్వీకరించి.. ఎఫ్ఐఆర్ నమోదు కానీ కేసును సాకుగా చూపిస్తూ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మండిపడ్డారు.

**ఆ నామినేషన్ తిరస్కరణపై పోరాడతాం..**

దేశంలో ప్రజాస్వామ్యం దయనీయ పరిస్థితుల్లో ఉందని కేసీ వేణు గోపాల్ వ్యాఖ్యానించారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ గురించి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడానికి వెళ్తే కార్యాలయం లోపలికి ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని అన్నారు. ఇతర పార్టీల్లో గెలిచిన ఎంపీలను బీజేపీ ఎంపీలుగా మార్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటివరకు ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ఇప్పుడు సీటు చోరీకి పాల్పడుతోందని ఆక్షేపించారు. దేశంలో ఉన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించామని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, పెరుగు తున్న పెట్రోల్, డీజిల్ ధరలు, ఆర్థిక సంక్షోభం అంశాలపై మాట్లాడామని తెలిపారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా కేంద్రప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం బాగా పెరిగిపోతుందని చెప్పుకొచ్చారు.

**దేశ యువత భవిష్యత్తు ఆందోళనలో ఉంది..**

దేశ యువత భవిష్యత్తు ఆందోళనలో ఉందని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. పేపర్ లీకుల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రంగా ప్రభావితం అయ్యారని చెప్పారు. నీట్ పరీక్ష లీక్‌పై కేంద్ర విద్యాశాఖ మంత్రి కనీసం నైతిక బాధ్యత కూడా వహించడం లేదని ఆగ్రహించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేపర్ లీక్ అంశాలు దేశంలో ఇప్పుడు ఉన్న ప్రధాన సమస్యలని ప్రస్తావించారు. రానున్న రెండు, మూడు నెలల్లో విద్యావ్యవస్థ లోపాలపై దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతోందని... కానీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఉపశమన చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల మన రైతాంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్త ఆందోళనల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు.




## ఒకే ట్రాక్‌పైకి ఎదురెదురుగా వచ్చిన రైళ్లు!

**భువనేశ్వర్ (ఒడిశా) :** ఒడిశా రాజధాని భువనేశ్వర్ సమీపంలో ఇవాళ (జూన్ 11) ఒకే ట్రాక్‌పై రెండు రైళ్లు ఎదురెదురుగా రావడంతో కలకలం రేగింది. రైల్వే సిబ్బంది సమయానుకూలంగా స్పందించడంతో ఒక పెద్ద రైలు ప్రమాదం త్రుటిలో తప్పింది. ఈ ఘటన భువనేశ్వర్‌లోని అత్యంత రద్దీగా ఉండే 'ఝార్పడ' వంతెన సమీపంలో చోటు చేసుకుంది. ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఒక ఖాళీ రైలు భువనేశ్వర్ నుంచి మంచేశ్వర్ వైపు వెళుతుండగా, అదే సమయంలో మరో రైలు దానికి ఎదురుగా అదే ట్రాక్ మీద వస్తోంది. సరిగ్గా ఝార్పడ వంతెన సెక్షన్ వద్ద ఈ రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పైకి వచ్చేశాయి. అయితే, ఈ లోపాన్ని గుర్తించిన రైల్వే సిబ్బంది, లోకో పైలట్లు అత్యంత వేగంగా స్పందిం చారు. ఎదురెదురుగా వస్తున్న రెండు రైళ్లను చాలా దగ్గరగా సురక్షి తంగా నిలిపి వేయగలిగారు. ఈ ఘటనతో కాసేపు అక్కడ ఉత్కంఠ, తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఈ ఘటనపై ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రెస్‌నోట్ విడుదల చేసింది. షంటింగ్ (షెడ్యూల్డ్ నిర్వహణ.. మరమ్మతులు, క్లీనింగ్) పనుల కోసం ఖాళీ కోచ్‌లను తరలించేటప్పుడు ఈ పొరపాటు జరిగిందని వెల్లడించింది. ఒక ఖాళీ రైలు, అక్కడ అప్పటికే ఆగి ఉన్న మరో ఖాళీ రైలుకు చాలా సమీపంలోకి వచ్చిందని వెల్లడించింది.



ప్రమాద సమయంలో రెండు రైళ్లలోనూ ప్రయాణికులు లేరని, ఈ ఘటన ప్రధాన లైన్‌కు దూరంగా జరగడం వల్ల సాధారణ ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని తెలిపింది. అలాగే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని సదరు ప్రెస్ నోట్‌లో పేర్కొన్నారు. ఘటనా స్థలానికి రైల్వే సాంకేతిక బృందం, ఉన్నతాధికారులు తక్షణమే చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సిగ్నలింగ్ లోపమా? కమ్యూనికేషన్ ఫెయిల్యూర్? లేదా సిబ్బంది నిర్వహణ లోపమా? అనే విషయాలపై రైల్వే శాఖ ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించారు. ఈ ఘటన కచ్చితమైన కారణాలను తెలుసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వే అధికారులు స్పష్టం చేశారు.

## డీఎస్సీపై అపోహలు వద్దు.. అక్టోబర్‌లో మరో నోటిఫికేషన్: ఏపీ విద్యాశాఖ

**అమరావతి, (రాజధాని వార్తలు):** డీఎస్సీపై రెండుసార్లు సమగ్ర వివరణ ఇచ్చినా నిరాధార ఆరోపణలే మళ్లీ మళ్లీ వస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. అక్టోబర్‌లో జాబ్ క్యాలెండర్‌లో భాగంగా మళ్లీ డీఎస్సీ నోటిఫికేషన్ వస్తోందని చెప్పుకొచ్చారు. దీనిపై ఎవరికీ ఎలాంటి అపోహలు వద్దని అన్నారు. గురువారం అమరావతి వేదికగా కోన శశిధర్ మీడియాతో మాట్లాడారు. లీక్‌కు ఎలాంటి స్కోప్ లేకుండా డీఎస్సీ నిర్వహించామని స్పష్టం చేశారు. హారిజాంటల్ రిజర్వేషన్ అర్థం చేసుకోని వాళ్లే అనవసర విమర్శలు చేస్తున్నారని చెప్పారు. కాల్ లెటర్ వచ్చినంత మాత్రాన ఉద్యోగం వచ్చినట్లు కాదని నోటిఫికేషన్‌లోనే స్పష్టం చేశామని అన్నారు. సర్టిఫికేట్ ధ్రువీకరణ కోసమే కాల్ లెటర్‌లు పంపిస్తామని వివరించారు.ఎక్కడైనా సెలెక్షన్ లిస్ట్ ఉంటుంది తప్ప రిజెక్షన్ లిస్ట్ ఉండదని చెప్పుకొచ్చారు. ఇంకో డీఎస్సీ కూడా వస్తున్నందున అభ్యర్థులు ఈ విధానాన్ని అర్థం చేసుకో వాలని సూచించారు. ఎవరికైనా ఇంకా అనుమానాలు ఉంటే కమిషనర్ కార్యాలయంలో సమాచారం కోసం అందుబాటులో ఫోన్ నంబర్ ఉందని, అందరి అనుమానాలు నివృత్తి అవుతాయని కోన శశిధర్ పేర్కొన్నారు.

**పకడ్బందీగా డీఎస్సీ పరీక్ష నిర్వహించాం: అజయ్ జైన్**

డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా విధానంపై ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన



కార్యదర్శి అజయ్ జైన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డీఎస్సీలో క్రీడా కోటా పారదర్శకంగా అమలు చేశామనటానికి అన్నీ ఆన్‌లైన్‌లో ఉంచామని స్పష్టం చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వ ఉత్త ర్వుల ప్రకారమే పకడ్బందీగా డీఎస్సీ పరీక్ష నిర్వహించామని తేల్చి చెప్పారు. 2019లో ఇంటర్ కాలేజ్ రిక్రూట్‌మెంట్ జరిగిందని, కానీ ఇప్పుడలా చేయలేదని వివరించారు. ఇంటర్ డిస్ట్రిక్ట్, స్టేట్, ఇంటర్నేషనల్, ఒలింపిక్స్ వరకు సర్టిఫికెట్లు స్పోర్ట్స్ కోటాలో చూశా మని వెల్లడించారు. నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు అప్‌లోడ్ చేయని వారికి ఉద్యోగం రాలేదని అన్నారు. అలాంటి వారు కొందరు కోర్టుకు వెళ్లారని, కోర్టు ఇచ్చే ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నడుచు కుంటుందని అజయ్ జైన్ స్పష్టం చేశారు.

# ఫైబర్ ఎకానమీ: భారత్‌కి లభించిన అతిపెద్ద అంతర్జాతీయ అవకాశం

నార (ఫైబర్)తో భారతదేశానికి ఉన్న అనుబంధం కేవలం నిన్న మొన్నటిది కాదు; అది ఒక నాగరికతతో ముడిపడి ఉంది, దాదాపు 5,000 సంవత్సరాల ఈ బంధం మన గ్రామాలు, సాంప్రదాయాలు, మన సమష్టి గుర్తింపులో ఒక భాగమైపోయింది. మొహెంజోదారో కాలం నాటి, "వోవెన్ ఎయిర్" గా ప్రపంచ వ్యాప్తంగా కీర్తించబడిన ప్రసిద్ధ ముస్లిన్ వస్త్రాల నుంచి, ఖండాలు దాటి ప్రయాణించిన మన చేతివృత్తుల నైపుణ్యం వరకు ఫైబర్ ఎల్లప్పుడూ మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాడిగా నిలిచింది. నేడు, ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ, స్థిరత్వం దిశగా ఒక సరికొత్త విప్లవం వస్తున్న తరుణంలో, ఆ పురాతన సంప్రదాయ జ్ఞానమే మనకు అతిపెద్ద పోటీతత్వ ప్రయోజనంగా మారనుంది. దశాబ్దాలుగా అరటి బోదెను మనం కేవలం ఒక వ్యవసాయ వ్యర్థంగా పారేసేవాళ్లం. కానీ నేడు, అదే ముడి వ్యర్థాన్ని అత్యధిక నాణ్యత గల నారగా మారుస్తూ, ఎగుమతి మార్కెట్లకు సరఫరా చేస్తున్నాం, గ్రామీణ జీవనోపాధిని కాపాడుతున్నాం, వ్యవసాయ వ్యర్థాలను జాతీయ ఆదాయంగా మారుస్తున్నాం. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, స్థానిక వనరుల సమృద్ధి నుంచి అంతర్జాతీయ అవకాశాల వరకు ఇదే భారతదేశపు 'నూతన యుగ ఫైబర్' ఉద్యమ సారాంశం, ఇది పర్యావరణ అనుకూలమైన హరిత పదార్థాలు, భవిష్యత్ అవసరాలకు సరిపోయే వస్త్ర రంగంలో భారతదేశం ప్రపంచ నాయకత్వాన్ని సాధించడానికి బాటలు వేస్తోంది. నూతన యుగ ఫైబర్స్ అనేవి భారతదేశ సాంప్రదాయ జ్ఞానాన్ని, ఆధునిక ఆవిష్కరణలతో ముడిపెట్టి తయారు చేసే పర్యావరణ అనుకూలమైన, వృక్ష ఆధారిత పదార్థాలు. వెదురు, జనపనార, అరటి, అనాస ఆకు నార, అవిసె, రామీ, సిసల్, జిల్లేడు, బూరుగు నార వంటివి శతాబ్దాలుగా మనకు అందుబాటులో ఉన్నప్పటికీ, ఇప్పుడు వాటిని టెక్స్‌టైల్స్, రక్షణ రంగం, బయోడిగ్రేడబుల్ కంపోజిట్స్, ప్రీమియం ఉత్పత్తుల తయారీ వంటి అత్యంత విలువైన రంగాలలో సరికొత్తగా ఉపయోగిస్తున్నారు. ఇవి పర్యావరణ పరిరక్షణ కోసం భారతదేశ సహజ నారల పరిధిని మరింత విస్తృతం చేస్తున్నాయి. ప్రస్తుతం ప్రజల ఆదాయాలు పెరగడం, అంతర్జాతీయంగా పర్యావరణ నిబంధనలు కఠినతరం కావడం, ముడి పదార్థాల మూలాలను స్పష్టంగా తెలుసుకోవాలనే డిమాండ్ల వల్ల అంతర్జాతీయ సరఫరా గొలుసులో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. వినియోగదారులు తాము ధరించే దుస్తులలో సౌకర్యాన్ని, శ్వాసక్రియకు అనుకూలమైన గుణాన్ని, పర్యావరణ అనుకూలతను కోరుకుంటున్నారు. ఈ నిర్మాణాత్మక మార్పుల కారణంగానే భారతదేశ ఫైబర్ వినియోగం ప్రస్తుతం ఉన్న 15 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 2030 నాటికి 23 మిలియన్ మెట్రిక్ టన్నులకి పెరుగుతుందని అంచనా. శతాబ్దాల అనుభవంతో భారతదేశం అందించే నైతిక, స్థిరమైన, అత్యుత్తమ నాణ్యత కలిగిన సహజ నారల కోసమే ప్రపంచ దేశాలు ఇప్పుడు ఆసక్తిగా చూస్తున్నాయి. ఈ ఉన్నతమైన ఆలోచనకు బలమైన సంస్థాగత, విధానపరమైన కార్యచరణ మద్దతు ఉంది. 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద 2026-2031 కాలానికి గాను రూ. 5,664 కోట్ల మొత్తం వ్యయంలో, కేవలం 'నూతన యుగ ఫైబర్స్' విభాగం కోసమే రూ. 300 కోట్లు ప్రత్యేకంగా కేటాయించారు. దీనికి తోడుగా, కేంద్ర బడ్జెట్ 2026-27లో ప్రకటించిన 'నేషనల్ ఫైబర్ మిషన్' దీనికి విస్తృత వ్యూహాత్మక మద్దతును అందిస్తుంది, ఇది ప్రధానంగా నాలుగు ముఖ్యమైన స్తంభాలపై ఆధారపడి పనిచేస్తుంది: సాగు, ముడి పదార్థాల అభివృద్ధి కోసం 'కృషి-సూత్ర', పరిశోధన, ఆవిష్కరణల కోసం 'ఇన్ఫినిటీ', మౌలిక వసతుల కల్పన, గ్రామీణ పరిశ్రమల స్థాపన కోసం 'గ్రామ్-సేతు', బ్రాండింగ్, మార్కెట్ అభివృద్ధి కోసం 'జీఎమ్పీఎస్'. ఈ విధానపరమైన బలానికి వెనుక దశాబ్దాల శాస్త్రీయ పరిశోధనల ఫలితాలు ఉన్నాయి. సంప్రదాయబద్ధంగా శివుని పూజకు ఉపయోగించే జిల్లేడు, 'నార్తర్న్ ఇండియా టెక్స్‌టైల్ రీసెర్చ్ అసోసియేషన్'లో జరిగిన 18 ఏళ్ల సుదీర్ఘ పరిశోధనల తర్వాత ఒక అద్భుతమైన ఆవిష్కరణగా అవతరించింది. ప్రస్తుతం దీనిని మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ అత్యంత శీతల వాతావరణంలో విధులు నిర్వహించే మన సైనికుల కోసం స్లీపింగ్ బ్యాగుల వంటి రక్షణ రంగ అవసరాలలో ఉపయోగిస్తున్నారు. ఇవి సాధారణ పాలిస్టర్ ప్రత్యామ్నాయాల కంటే 10% తేలికైనవి, ఉన్ని కంటే వెచ్చనివి మరియు సీఎల్ఓ/సెల్ సర్టిఫికేషన్ పొందినవి. ఎటువంటి రసాయన ఎరువులు లేకుండా, దేశంలోని 55 లక్షల హెక్టార్ల బంజరు భూముల్లో దీనిని పండించవచ్చు, ఇది రైతులకు ఎకరాకు ఏడాదికి రూ. 1.5-2 లక్షల వరకు ఆదాయాన్ని ఇస్తుంది. మరోవైపు అరటి నార ద్వారా ఏటా 1.8 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం లభిస్తుందని అంచనా, ఇది వ్యవసాయ వ్యర్థాల నుంచి రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతుంది, అలాగే వెదురు సాగు హెక్టారుకు 60 టన్నుల వరకు బయోమాస్ దిగుబడిని ఇస్తుంది, ఇది ఈశాన్య భారత రాష్ట్రాలకు ఒక పెద్ద ఆర్థిక అవకాశాన్ని సృష్టిస్తుంది. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో జనపనార సాగుకు అనుమతులు లభించడంతో, అంతర్జాతీయ మార్కెట్లో ఇది ఒక మంచి అవకాశంగా దూసుకుపోతోంది. వీటితో పాటు అవిసె, సిసల్, రామీ, అనాస నార, దూలగొండి, బూరుగు నారలు భారతదేశ స్థిరమైన ఫైబర్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. ఈ శాస్త్రీయ పురోగతి నేపథ్యంలో, ఇటీవల నిర్వహించిన 'నూతన యుగ ఫైబర్స్ జాతీయ సదస్సు' సైన్స్, పాలసీ మరియు పరిశ్రమలు ఒకే చోట చేరేందుకు ఒక గొప్ప వేదికగా నిలిచింది. పరిశోధకులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు, రైతు సంఘాలు, విధాన నిర్ణేతలు అందరూ ఇందులో భాగస్వాములయ్యారు. 10 ప్రాధాన్యతా ఫైబర్లను కవర్ చేస్తూ మూడు టాస్క్‌ఫోర్స్ నివేదికలను విడుదల చేశారు, ఇవి క్షేత్రస్థాయి విజ్ఞానాన్ని నేరుగా పథకాల రూపకల్పనగా, పెట్టుబడి ప్రాధాన్యతలుగా మారుస్తాయి. ఈ సదస్సులో కేవలం విజయాల గురించే కాకుండా ప్రమాణాలు, శుద్ధీకరణ మౌలిక సదుపాయాలు, ముడి పెట్టుబడుల వంటి రంగాలలో ఉన్న లోపాలను కూడా బహిరంగంగా చర్చించారు, ఇది క్షేత్రస్థాయి అమలుపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చూపుతుంది. ఈ సదస్సు ద్వారా కొన్ని ముఖ్యమైన ప్రాధాన్యతలు వెలుగులోకి వచ్చాయి: ఉత్పత్తిని రాబోయే ఐదేళ్లలో ప్రస్తుత 10,000 మీ నుంచి 10 లక్షల మీకి పెంచడం, నాణ్యతా ప్రమాణాలను అభివృద్ధి చేయడం, స్వదేశీ యంత్రాల తయారీని ప్రోత్సహించడం ద్వారా దిగుమతి చేసుకునే శుద్ధీకరణ టెక్నాలజీపై ఆధారపడటాన్ని తగ్గించడం, సాగు నుంచి విలువ జోడింపు వరకు క్లస్టర్ ఆధారిత ఫైబర్ వ్యవస్థలను నిర్మించడం. ఈ చర్యలన్నీ కలిసి 'నూతన యుగ ఫైబర్స్'ను గ్రామీణ శ్రేయస్సు, స్థిరమైన వృద్ధి కోసం ఒక సమగ్ర ప్రభుత్వ మిషన్‌గా మారుస్తున్నాయి. ఈ రంగంలో అత్యంత విప్లవాత్మకమైన అంశం 'ఫైబర్ బ్లెండింగ్' (వివిధ నారల మిశ్రమం). భారతదేశ బలం కేవలం ఒకే రకమైన ఫైబర్‌లో లేదు, వాటిని తెలివిగా కలపడంలో ఉంది; ఉదాహరణకు- తేలికపాటి వెచ్చదనం కోసం జిల్లేడును, మరింత వెచ్చదనం కోసం ఉన్నిని, గాలి ఆడే గుణం కోసం వెదురును, మృదుత్వం కోసం పత్తిని కలిపి సరికొత్త వస్త్రాలను సృష్టించవచ్చు. ఇలా వివిధ రకాల నారలను కలపడం అనేది రాజీ పడటం కాదు; ఇదొక 'పనితీరు అప్‌గ్రేడ్', దీని ద్వారా దుస్తులు మరింత బలంగా, స్మార్ట్‌గా, పర్యావరణ అనుకూలంగా మారడమే కాకుండా ఫ్యాషన్, జీవన విధానం, సాంకేతిక టెక్స్‌టైల్స్ రంగాలలో అద్భుతమైన సౌకర్యాన్ని, మెరుగైన తేమ నిర్వహణను, మన్నికను, బహుముఖ ప్రజ్ఞను అందిస్తాయి. దీనివల్ల లభించే ప్రయోజనాలు యావత్ విలువ గొలుసుకు అందుతాయి. వినియోగదారులకు మెరుగైన సౌకర్యం, తయారీదారులకు అత్యంత నాణ్యమైన, విభిన్నమైన ఉత్పత్తులు, అలాగే రైతులకు వైవిధ్యమైన డిమాండ్ ద్వారా మరింత మెరుగైన స్థిరమైన ఆదాయం లభిస్తాయి. భారతదేశానికి బ్లెండింగ్ అనేది కేవలం ఒక సాంకేతిక ఆవిష్కరణ మాత్రమే కాదు; ఇది ముడి ఫైబర్ సరఫరాదారు స్థాయి నుంచి భారతీయ గుర్తింపుతో కూడిన అంతర్జాతీయ బ్రాండ్‌లను నిర్మించే ఒక బలమైన వంతెన. మౌలికంగా చూస్తే, 'నూతన యుగ ఫైబర్ ఉద్యమం' అంటే ప్రజల జీవితాలను మార్చడం, రైతులకు నూతన అవకాశాలను సృష్టించడం, గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేయడం, మహిళా సాధికారతను పెంపొందించడం, స్థానిక వనరులతో అంతర్జాతీయ సంస్థలను నిర్మించేందుకు మన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం. ప్రధాని నరేంద్ర మోదీ 5ఎఫ్ విజన్ ఆధారంగా రూపుదిద్దుకున్న భారతదేశపు ఈ 'గ్రీన్ ఫైబర్ విప్లవం' కేవలం సుదూర వాగ్దానం కాదు. మన వ్యూహం సిద్ధంగా ఉంది, సంస్థలు రంగంలోకి దిగాయి, సైన్స్ నిరూపితమైంది, మన పారిశ్రామికవేత్తలు సన్నద్ధమయ్యారు. భారతదేశం ఇప్పుడు ప్రతి నారతో, ప్రతి మిశ్రమంతో, ప్రతి ప్రాంతంలో, ప్రతి పొలంలో తన వస్త్ర రంగ చరిత్రలో ఒక నూతన మహోజ్వల అధ్యాయాన్ని లిఖిస్తోంది.



**- గిరిరాజ్ సింగ్**

(రచయిత: కేంద్ర జౌళి శాఖ మంత్రి; ఇవి వారి వ్యక్తిగత అభిప్రాయాలు)

# విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు ఇచ్చే టెండర్లను రద్దు చేసి..ఆర్టీసి ద్వారా బస్సులు కొనుగోలు చేయాలి

**- రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి ఉద్యోగులను సన్నద్ధం చేసేందుకు ఈ నెల 16 నుండి 20 వరకు జేఏసి ఆద్వర్యంలో 5 ఉద్యమ సన్నాహక సదస్సులు నిర్వహిస్తున్నాము**

**- ఆర్టీసి ఉద్యోగుల ఉద్యమ కార్యాచరణ లేఖను సి.యం/సియస్ కార్యాలయాలకు ఇచ్చాం - స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ టిఆర్ & బి మరియు ఆర్టీసి విసి & యం.డికి కలసి జేఏసి లేఖలు ఇచ్చాం - ఏపిపిటిడి (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జేఏసీ కన్వీనర్లు వై.శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు వెల్లడి**



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ)లో ప్రవేశపెట్టనున్న విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా నిర్వహించాలన్న ఆలోచనలను విరమించుకొని విధ్యుత్ బస్సులకోసం ఇచ్చిన టెండర్లను రద్దుచేసి ఈ విద్యుత్ బస్సులన్ని ఆర్టీసి ద్వారా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని, ప్రస్తుతం ఉన్న ఖాళీలు ఉన్న 10 వేల పోస్టులు భర్తీ చేయాలని, వెంటనే 4000 బస్సులు కొనుగోలు చేయాలని, స్త్రీ-శక్తి పథకం వలన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అలాగే ప్రభుత్వం నుండి రావల్సి పిఆర్సి, డిఏ బకాయిలు చెల్లించాలని, ఐఆర్, పెండింగు డిఏలు నాలుగు ప్రకటించాలని, 12వ పిఆర్సీ కమీషన్‌ను వటనే నియమించాలని తధితర సమస్యలతో కూడిన లేఖ ద్వారా అందజేసామని ఏపిపిటిడి (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల (జేఏసీ) కన్వీనర్లు వై.శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేసారు. ప్రభుత్వం విద్యుత్ బస్సులు ప్రవేటు ఆపరేటర్లకు ఇచ్చే నిర్ణయాన్ని విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఉద్యమ కార్యక్రమాలలో బాగంగా ఈనేల 16 నుండి 20 వరకు ఉద్యమసన్నాహాక సదస్సులు నాలుగు జోన్లలో ఐదు చోట్ల చేపడతామని ఇందులో బాగంగా ఈనెల 16న విజయనగరంలోను, 17న విజయవాడలోను, 18న నెల్లూరులోను, 19న తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల ఉద్యోగులతోను, 20న అనంతపురంలో ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లా ఉద్యోగులతో సదస్సులు నిర్వహిస్తామని బుదవారం ఆర్టీసి హౌస్ వద్ద, సచివాలయంలో కృష్టబాబుని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ టిఆర్ & బి మరియు ఇన్‌చార్జి ఆర్టిసి విసి & యం.డి యం.టి.కృష్ణ బాబు సచివాలయంలోను, ఆర్టీసి హౌస్‌లో ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కె.యస్.బ్రహ్మానందరెడ్డికి కలసి లేఖలు ఇవ్వడమే కాకుండా ముఖ్యమంత్రి, రవాణా మంత్రి, ఛీఫ్ సెక్రటరీ కార్యాలయాలలో ఓ.యస్ డిలకు లేఖలు అందజేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-నర్వీనర్ పి.వి.రమణారెడ్డి (యన్.యం.యు.ఏ) జి.వి. నరసయ్య (ఆర్టీసీ ఇయు) ఇతర కో-కన్వీనర్లు సిహెచ్.సుందరయ్య, కట్టా సుబ్రమణ్యం (ఎస్‌డబ్ల్యూఎఫ్), ఎస్.వి.శేషగిరిరావు, వై.శ్రీనివాసరావు (కార్మిక పరిషత్) తధితరులు హాజరయ్యరు. ఈ సమావేశాలు అనంతరం జెఏసి నాయకులు మిడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం, యాజమాన్యం ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రైవేట్ ఆపరేటర్లకు విద్యుత్ బస్సులతో పాటు విలువైన డిపో స్థలాలను లీజు పేరుతో అప్పగించే ప్రయత్నాలు చేస్తున్న నిర్ణయాలు ఆర్టీసి దశలవారిగా ప్రవేటికరించేందుకే నన్న ఆందోళణలో ఆర్టీసి ఉద్యోగులు ఉన్నారని వారు తెలియజేసారు. ఇప్పటికే విధ్యుత్ బస్సు ఆపరేటర్ల కోసం కేటాయించి ఖాళీ చేయించిన విధ్యదరపురం, నెల్లూరు 2 డిపో, గుంటూరు 2 డిపోలను పునః ప్రారంబించాలని అలాగే మంగళం డిపోని కాళీచేయించాలను కుంటున్న విధానాలు మానుకోవాలని, ఆర్టీసీ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడంతో పాటు, ప్రైవేటీకరణకు దారితీస్తుందని ఆరోపించారు.ఎన్నో దశాబ్దాల నుండి ప్రభుత్వ రంగ సంస్థగా ఆర్టీసీ కోట్లాది మంది ప్రజలకు సేవలందిస్తోందని, పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులను పెంచి, ఉద్యోగ నియామకాలు చేపట్టి సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణకు దారి తీసే విధానాలు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ జేఏసిగా జూన్ 16 నుండి జూన్ 20 వరకు నాలుగు జోన్ల పరిధిలో ఐదు చోట్ల ఉద్యమ సన్నాహక సదస్సులతో పాటు జూన్ 23 & 24 తేదీలలో రాష్ట్ర వ్యాప్తముగా అన్ని డిపోలు/యూనిట్లలో ఎర్ర రిబ్బన్ ధరించి విధులకు హాజరై, గేటు మిటింగు ధర్నాలు నిర్వహిస్తామని తదుపరి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకు ఆర్టీసీ ఉద్యోగ సంఘాల జె.ఎ.సి సమావేశం జూన్ 28వ తేదీన విజయవాడలో నిర్వహిస్తామని తెలియజేసారు.


# రాజధాని అమరావతిలో ఏర్పాటు కానున్న గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్..పూర్తైన ఒప్పందం



**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రజారాజధాని అమరావతిలో మరో ప్రముఖ విద్యాసంస్థ ఏర్పాటు కానుంది. ప్రపంచ స్థాయి విద్యా సదుపాయాలతో పేరొందిన గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ తమ విద్యాసంస్థను అమరావతిలో స్థాపించేందుకు ఏపీ సిఆర్డీఏతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం 2026 జూన్ 10న ఏపీ సిఆర్డీఏ & విద్యాసంస్థను నిర్వహిస్తున్న GIIS K12 ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య జరిగింది. ఏపీ సిఆర్డీఏ తరఫున జాయింట్ డైరెక్టర్ (ఎస్టేట్స్) జుబిన్ రాయ్, GIIS K12 ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున కంట్రీ డైరెక్టర్ రాజీవ్ కౌల్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ప్రాజెక్టు కోసం అమరావతి రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు మండలం శాఖమూరు గ్రామంలో 4 ఎకరాల భూమిని కేటాయించారు. గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో ఆధునిక విద్యా ప్రమాణాలతో కూడిన పాఠశాల క్యాంపస్‌ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు విద్యాసంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ విద్యాసంస్థ ఏర్పాటు ద్వారా అమరావతి, పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. ఈ సంస్థ స్థాపనతో ప్రజారాజధాని అమరావతిలో విద్యా మౌలిక వసతులు మరింత బలోపేతం చెందడంతో పాటు స్థానికులకు విరివిగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# వరద ముంపు నియంత్రణపై తక్షణ చర్యలు

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాజధానిలో కొండవీటివాగు, పాలవాగు అభివృద్ధి పనులకు ఎక్కడా అవాంతరాలు లేకుండా చర్యలు చేపట్టాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి వారు అధికారులను ఆదేశించారు. వర్షాల దృష్ట్యా గురువారం రాజధాని అమరావతిలోని కొండవీటివాగు, పాలవాగులలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గత తనిఖీలలో సూచించిన విధంగా వరద నియంత్రణ పనులకు సబంధిత ప్రదేశాలలో సమీక్షించారు. రాయపూడి నుంచి వెంకటపాలెం వరకు పాలవాగులో నీటి పారుదలకు గల అడ్డంకుల తొలగింపులను పరిశీలించారు. అదేవిధంగా కొండవీటివాగులో ఈ - 11 రోడ్డు వెస్ట్ బైపాస్ జంక్షన్ వద్ద ఎదురు ప్రవాహం, దిగువ ప్రవాహాల వద్ద చురుగ్గా జరుగుతున్న పనులను పరిశీలించారు. ముఖ్యంగా వెస్ట్‌బైపాస్ వద్ద రెండు వాగులు దాటే ప్రదేశాలలో అవసరమైన చోట చైన్‌మిషన్లను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసి అడ్డంకులను తొలగించాలని ఆదేశించారు. ఈ - 4, ఈ - 10, ఈ - 11, ఈ -12 వెస్ట్‌బైపాస్ బ్రిడ్జిల వద్ద వాగుల ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఇంజినీరింగ్ అధికారులను ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో ఏడీసీ ఛీఫ్ ఇంజినీర్లు బి.నరసింహమూర్తి, సీహెచ్.ధనుంజయ, సూపరింటెండింగ్ ఇంజినీర్లు కె.రామ్మోహనరావు, వి.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కె.బసవేశ్వరరావు, వి.పద్మాకర్, బి.శ్రీధర్, డిఈ వై.శ్రీనివాస్, ఎంవీఆర్ ఇన్‌ఫ్రా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సామర్లకోటలో సైకో వీరంగం

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట - పెద్దాపురం మెయిన్ రోడ్డులో స్టేట్ బ్యాంకు వద్ద ఒక వ్యక్తి సైకో మాదిరిగా రెచ్చిపోయి చాకుతో వీరంగం చేస్తూ ప్రజలపై దాడికి యత్నించాడు.

బుధవారం జరిగిన ఈ సంఘటన ప్రయాణీకులు, ప్రజలను తీవ్ర భయాందోళనాలకు గురి చేసింది. రోడ్డుపై వెళుతున్న ప్రతి ఒక్కరిని చాకుతో బెదిరిస్తూ తిరగటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సైకో ప్రయాణికుల పీకలు కోసేందుకు చాకుతో ప్రయత్నించగా ప్రమాదం నుండి కొందరు బయట పడ్డారు. దాడికి పాల్పడుతున్న సైకోను ఎట్టకేలకు స్థానికులు చాకచక్యంగా పట్టుకుని కాళ్లు చేతులు కట్టి, దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. అతడు ఉన్మాదిగా ప్రవర్తించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అతడి దాడి నుంచి తృటిలో ప్రమాదం నుంచి బయట పడినట్టు పలువురు ప్రయాణీకులు తెలిపారు. పోలీసులు ఇటువంటి వ్యక్తుల పట్ల కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# సంపాదకీయం

## విదేశీ మార్కెట్లకు ఎగుమతుల ప్రాధాన్యత

### - జీడీపీ వృద్ధి మరియు రూపాయి బలోపేతానికి ఏకైక మార్గం

ఒక దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క బలాన్ని, స్థిరత్వాన్ని అంచనా వేయడానికి ఆ దేశ కరెన్సీ విలువ, స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు అత్యంత కీలకమైన సూచికలు. ప్రస్తుత ప్రపంచీకరణ యుగంలో, భారతదేశం ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో దూసుకుపోతోంది. అయితే, ఈ గమ్యాన్ని చేరుకోవడానికి కేవలం దేశీయ వినియోగం పైనే ఆధారపడితే సరిపోదు. అంతర్జాతీయ మార్కెట్లలో మన ముద్రను బలంగా వేయాలి. సరళంగా చెప్పాలంటే, విదేశీ మార్కెట్లకు మన ఎగుమతులను భారీగా పెంచడం ద్వారా మాత్రమే స్థిరమైన జీడీపీ వృద్ధిని సాధించడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువను గణనీయంగా బలోపేతం చేయవచ్చు.

ఆర్థిక సూత్రం: ఒక దేశం ఎంత ఎక్కువగా ఎగుమతులు చేస్తే, ఆ దేశంలోకి అంత ఎక్కువగా విదేశీ మారక ద్రవ్యం వస్తుంది. ఇది దేశీయ కరెన్సీకి అంతర్జాతీయంగా డిమాండ్‌ను పెంచి, రూపాయిని శక్తివంతంగా మారుస్తుంది.

**జీడీపీ వృద్ధిలో ఎగుమతుల కీలక పాత్ర**

స్థూల దేశీయోత్పత్తి గణనలో ఎగుమతులు అత్యంత ప్రాధాన్యత కలిగిన భాగం. మనం విదేశాలకు వస్తు సేవలను విక్రయించినప్పుడు, ఆ ఆదాయం నేరుగా మన జాతీయ ఆదాయంలోకి చేరుతుంది.

**ఉత్పాదక రంగానికి ఊతం:**

ఎగుమతుల డిమాండ్ పెరిగినప్పుడు, దేశంలోని పరిశ్రమలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి వస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వస్తువులను తయారు చేయడానికి స్థానిక పరిశ్రమలను ప్రోత్సహిస్తాయి.

ఉపాధి అవకాశాల సృష్టి: తయారీ, సేవా రంగాలు విస్తరించినప్పుడు, దేశంలో కోట్లాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆదాయాలు పెరిగి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.

**ఆర్థిక వ్యవస్థ విస్తరణ:**

కేవలం దేశీయ మార్కెట్ పరిమిత జనాభాపైనే ఆధారపడి ఉంటుంది. కానీ విదేశీ మార్కెట్లకు తలుపులు తెరిచినప్పుడు, మన వ్యాపారాలకు ప్రపంచ వ్యాప్తంగా వందల కోట్ల మంది వినియోగదారులు అందుబాటులోకి వస్తారు. ఇది ఆర్థిక వ్యవస్థను వేగంగా విస్తరింపజేస్తుంది.

**రూపాయి బలోపేతం: ఎగుమతులే రక్షణ కవచం**

ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ హెచ్చు తగ్గులకు లోనవ్వడం వెనుక ఉన్న ప్రధాన కారణం-మన దిగుమతులు, ఎగుమతుల కంటే ఎక్కువగా ఉండటమే. దీనినే 'వాణిజ్య లోటు' అంటారు. మనం పెట్రోలియం, ఎలక్ట్రానిక్స్ వంటి వస్తువుల కోసం భారీగా డాలర్లను చెల్లించాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని మార్చడానికి ఎగుమతులు ఎలా సహాయపడతాయో చూద్దాం:

డాలర్ల ప్రవాహం: మనం విదేశీ మార్కెట్లకు వస్తువులను అమ్మినప్పుడు, వారు మనకు అంతర్జాతీయ కరెన్సీ అయిన డాలర్లలో చెల్లింపులు చేస్తారు. దీనివల్ల దేశంలో విదేశీ మారక నిల్వలు పెరుగుతాయి.

రూపాయికి పెరుగుతున్న డిమాండ్: అంతర్జాతీయ వ్యాపారంలో భారతీయ వస్తువులకు డిమాండ్ పెరిగినప్పుడు, ఆ వస్తువులను కొనడానికి విదేశీయులు రూపాయిలను ఆశ్రయించాల్సి వస్తుంది. మార్కెట్ సూత్రాల ప్రకారం, దేనికైతే డిమాండ్ పెరుగుతుందో, దాని విలువ పెరుగుతుంది. తద్వారా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ సహజంగానే బలపడుతుంది.

**దిగుమతి ద్రవ్యోల్బణం నుండి ఉపశమనం:**

రూపాయి బలోపేతమైతే, మనం విదేశాల నుండి దిగుమతి చేసుకునే ముడి చమురు, ఇతర అవసరమైన వస్తువుల ధరలు తగ్గుతాయి. ఇది దేశంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడానికి, సామాన్యుడిపై భారం తగ్గించడానికి సహాయపడుతుంది.

**సవాళ్లు - అధిగమించాల్సిన వ్యూహాలు**

విదేశీ మార్కెట్లను చేజిక్కించుకోవడం అంత సులువు కాదు. అక్కడ కఠినమైన పోటీ, నాణ్యతా ప్రమాణాలు ఉంటాయి. అందుకోసం భారతదేశం కొన్ని వ్యూహాత్మక చర్యలు చేపట్టాలి:

1. నాణ్యత, ఆవిష్కరణ : ప్రపంచ మార్కెట్లలో చైనా, వియత్నాం వంటి దేశాల నుండి ఎదురయ్యే పోటీని తట్టుకోవాలంటే, మన ఉత్పత్తుల నాణ్యత అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి. ఇందుకోసం పరిశోధన, అభివృద్ధిపై పెట్టుబడులు పెంచాలి.

2. లాజిస్టిక్స్ ఖర్చుల తగ్గింపు: దేశంలో రవాణా వ్యవస్థను (రోడ్లు, ఓడరేవులు, రైల్వేలు) మరింత ఆధునీకరించాలి. వస్తువుల రవాణా ఖర్చు తగ్గినప్పుడే, మన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లో తక్కువ ధరకే అందుబాటులోకి వచ్చి పోటీని తట్టుకోగలవు.

3. సేవల రంగానికి మించి విస్తరించడం: సాఫ్ట్‌వేర్, ఐటీ సేవలలో భారతదేశం ఇప్పటికే ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. అయితే, దీనితో పాటు అగ్రికల్చర్, టెక్స్‌టైల్స్, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల నుండి కూడా ఎగుమతులను భారీగా ప్రోత్సహించాలి. సమృద్ధ్ భారత్‌ను నిర్మించడంలో ఎగుమతులు కేవలం ఒక ఆర్థిక వ్యూహం మాత్రమే కాదు, అది దేశ సార్వభౌమత్వాన్ని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని చాటి చెప్పే ఆయుధం. ఎగుమతులు పెరిగితే జీడీపీ పెరుగుతుంది, జీడీపీ పెరిగితే దేశ ఆర్థిక పునాది బలపడుతుంది, ఆ పునాదిపైనే రూపాయి ప్రపంచ వేదికపై గంభీరంగా నిలబడుతుంది. ప్రభుత్వాలు విధానపరమైన సడలింపులు ఇస్తూ, పరిశ్రమలకు రాయితీలు కల్పిస్తూ, ఎగుమతిదారులను ప్రోత్సహించినప్పుడే.. "భారతదేశంలో తయారైన వస్తువు" ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఇంటా మెరుస్తుంది. అప్పుడే రూపాయి బలపడటమే కాకుండా, భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తిగా మారుతుంది.

# కరప మండలంలో పదోన్నతి పొందిన కార్యదర్శులకు ఘన సన్మానం






**కరప, (రాజధాని వార్తలు):** పంచాయతీరాజ్ శాఖలో ఇటీవల జరిగిన పదోన్నతుల సందర్భంగా కరప మండలానికి చెందిన కార్యదర్శులకు బుధవారం ఘన సన్మానం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని చంద్రన్న సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి అధ్యక్షత వహించారు. పదోన్నతిపై బదిలీ అయిన సిరిపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.దుర్గాభవాని కరప గ్రామ పంచాయతీకి, పెద్దపురప్పాడు కార్యదర్శి ఎం.దుర్గాప్రభావతి గురజనపల్లి గ్రామ పంచాయతీకి నియమితులయ్యారు. అలాగే కొరుపల్లి కార్యదర్శి పి.లక్ష్మీనారాయణ కాజులూరు మండలం శీల గ్రామ పంచాయతీకి, కొంగోడు కార్యదర్శి గోనెల దుర్గాప్రసాద్ కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి గ్రామ పంచాయతీకి, గొర్రిపూడి-2 సచివాలయ కార్యదర్శి రాజల సుబ్బలక్ష్మి రౌతులపూడి మండలం గిడాజం గ్రామ పంచాయతీకి, ఉప్పలంక కార్యదర్శి మల్లాడి భవాని తల్లారేవు మండలం పిల్లంక గ్రామ పంచాయతీకి, వాకాడ కార్యదర్శి ఐ.దుర్గాప్రసాద్ పెద పూడి మండలం కుమారప్రియం గ్రామ పంచాయతీకి బదిలీపై వెళ్లారు. ఇతర మండలాల నుంచి పదోన్నతిపై కె.వి.సూర్యలక్ష్మి నడకుదురు గ్రామ పంచాయతీకి, ఎం.వెంకటలక్ష్మి వాకాడ గ్రామ పంచాయతీకి, బి.హేమాదేవి జెడ్.భావారం గ్రామ పంచాయతీకి, కె.రాజకుమార్ కురాడ గ్రామ పంచాయతీకి, ఎం.విష్ణుస్వరూప్ రెడ్డి వేములవాడ గ్రామ పంచాయతీకి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జటావల్లభుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు జరగడం ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా నిలిచిందన్నారు. పదోన్న తులు పొందిన అధికారులు భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం పదోన్నతి పొందిన కార్యదర్శులను మండల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో బీఎల్ నరసింహం, డిప్యూటీ ఎంపీడీఓలు సలాది వెంకట శ్రీనివాసరావు, పి వీరభద్రరావు, బ్రహ్మానందరావు, వైసీపీ సీనియర్ నాయకుడు పెంకే సత్తిబాబు, స్థానిక అధికారులు, సహచర ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన ఆస్తి చదువే

### - ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభావంతులైన గురుకుల విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అల్లవరం, (రాజధాని వార్తలు):** జీవితంలో మనకు ఎంత ఆస్తిపాస్తులు ఉన్నప్పటికీ మనతో జీవితాంతం ఉండే ఏకైక శాశ్వత ఆస్తి విద్య మాత్రమేనని విద్యార్థులంతా ఒక లక్ష్యంతో బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఆకాంక్షించారు. అల్లవరం మండలం గుబ్బల మాత కస్తూరి కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన గోడి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థుల అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇటీవల విడుదలైన 2025-26 విద్యా సంవత్సరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి అత్యుత్తమ మార్కులతో టాప్ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి అండగా నిలిచిన గురుకుల ప్రిన్సిపాల్‌ను ఎమ్మెల్యే ఆనందరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు చేతుల మీదుగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన ఉన్నత చదువులు చదవాలని కష్టపడి చదివి మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుతూ విద్యాబుద్ధులు నేర్పిస్తున్న మీ ఉపాధ్యాయులకు ఎన్నో త్యాగాలు చేసి మిమ్మల్ని చదివిస్తూ పెంచుతున్న మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు ఆత్మీయంగా దిశానిర్దేశం చేశారు. నిరుపేద విద్యార్థులు గురుకులాల్లో చదువుకుంటూ కార్పొరేట్ స్థాయికి ధీటుగా ఇటువంటి అద్భుతమైన ఫలితాలు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఫలితాలలో భాగంగా పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎం.ఎనోష్ రాజు 551, గౌతమ్ 542, జె. కిరణ్ 537 మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్‌లో టీ.లక్కీ ఎంపీసీ విభాగంలో 980, పి.బాలాజీ ఎంపీసీ విభాగంలో 970, ఆర్.విజయరాజు బైపీసీ విభాగంలో 932 మార్కులు సాధించగా, జూనియర్ ఇంటర్‌లో ఎం.సందీప్ బైపీసీ విభాగంలో 435 , ఎస్.హరిచరణ్ ఎంపీసీ విభాగంలో 450, కే.రోహిత్ ఎంపీసీ విభాగంలో 452 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, దాట్ల గోపిరాజు, బండిగుప్తపు సత్తిబాబు, కొల్లు విష్ణుమూర్తి, పచ్చిమాల ఏడుకొండలు, డాక్టర్ పులిదిండి నాగేశ్వరరావు, తోట నరసింహమూర్తి, కాండ్రేగుల సత్యనారాయణ, గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏలేరు కాలువలో అక్రమ మట్టి తవ్వకాలు...పట్టించుకోని అధికారులు

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం మండలం జీ రాగంపేట, వడ్లమూరు ప్రాంతాల్లో ఏలేరు కాలువలో మట్టి అక్రమ తవ్వకాలు కొనసాగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. మైన్స్, రెవెన్యూ, పోలీస్, ఏలేరు ప్రాజెక్టు అధికారుల వైఫల్యంతోనే ఈ దోపిడీ జరుగుతోందన్నారు. అయితే ఈ అక్రమ తవ్వకాల వల్ల ఏలేరు ఏటిగట్లు బలహీనపడుతున్నాయని, గత ఏడాది వరదలకు గట్లు తెగి పంట పొలాలు మునిగిపోయాయని రైతులు, ప్రజలు గుర్తు చేశారు. ఈ అక్రమ తవ్వకాలపై అధికారులు స్పందించి ఏలేరు ఏటికి రక్షణ కల్పించాలని, అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# జూలై నెలాఖరులోగా వరినాట్లు పూర్తి చేసుకోవాలి

### - నారుమడుల పరిశీలనలో ఏడి దుర్గాలక్ష్మి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ఎల్నినో ప్రభావం కారణంగా ఏడాది వర్షాల శాతం తక్కువగా ఉంటుందని నేపథ్యంలో జూలై 31వ తేదీలాగానే రైతులు వరి నాట్లు పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కే దుర్గాలక్ష్మి పిలుపునిచ్చారు. సామర్లకోట మండలం జి మేడపాడు గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు దుర్గా లక్ష్మీ నారు వేసిన పొలాలు, దుక్కిన పొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్‌నీనో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురుస్తాయని, అందువలన పంటను కొద్దిగా ముందుగా వేసుకోవాలని సూచించారు. జూలై 31 నాటికి వరినాట్లు అంటే ట్రాన్స్‌ప్లాంటేషన్ జరగా లని రైతులకు సూచించారు. మండలంలో ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రైతులకు ఎరువులు కార్డ్, ఎన్ ఎఫ్ ఎస్ ఎఫ్ ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. ఇంకా రైతులకు వరి సాగుపై ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్శనలో మండల వ్యవసాయాధికారి వి.మురళీధర్, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాల తయారీలో బిఎల్వోల పాత్ర కీలకం : ఆర్డీవో



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ఓటర్ జాబితాల కచ్చితత్వం, పారదర్శకత మరియు సమగ్రతను నిర్ధారించడంలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పెద్దాపురం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డీవో పి కృష్ణమూర్తి అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా సామర్లకోట తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ కె చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన ఎస్ఐ ఆర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దాపురం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి పి కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్‌ల ద్వారా బూత్ లెవల్ అధికారులకు వారి విధులు, బాధ్యతలు, ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియ, ఓటరు వివరాల ధృవీకరణ తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు. అనంతరం బి ఎల్ ఓల విధుల నిర్వహణకు అవసరమైన ఎస్ఐఆర్ కిట్లను అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ శిక్షణలో సామర్లకోట తహసీల్దార్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పెద్దాపురం ఎన్నికల డిప్యూటీ తహసీ ల్దార్, బి ఎల్ వో సూపర్‌వైజర్లు, మండల పరిధిలోని బి ఎల్ వోలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలు జీవ మనుగడకు పెనుముప్పు

### - వ్యర్థాలతో సాగరాన్ని కలుషితం చేయవద్దు - పాఠశాల విద్యార్థులతో కలిసి సాగర తీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించిన ఆర్ వై ఎఫ్, ఏ ఏ ఎఫ్



**అల్లవరం, (రాజధాని వార్తలు):** నిర్మలమైన ప్రశాంత సాగరాన్ని ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం చేయవద్దని, ప్లాస్టిక్ వ్యర్థాలు జీవ మనుగడకే పెనుముప్పని ప్రముఖ న్యాయవాది, రెస్పాన్సిబుల్ యూత్ ఫోర్స్ (ఆర్ వై ఎఫ్), అంబేద్కర్ యాక్షన్ ఫోర్స్ (ఏఏఎఫ్) వ్యవస్థాపకులు శెట్టుబత్తుల సుభాష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం నక్కా రామేశ్వరం సముద్ర తీరంలో గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులతో కలిసి తీరం పొడవున ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రం కలుషితం కావడంతో పాటు మత్స్య సంపదకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని పర్యావరణ సమతుల్యత దెబ్బతిని తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని సుభాష్ వివరించారు. ప్రజలు మురుగు కాలువలు, పంట కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేస్తున్నారని అవి సముద్రంలోనికి చేరుతున్నాయన్నారు. సాగరాన్ని కలుషితం కాకుండా కాపాడుకుంటే తీరం పొడవున ఉన్న ప్రజలు స్వచ్ఛమైన మంచి పర్యావరణాన్ని ఆస్వాదించగలరని అన్నారు. సముద్రం కలుషితమైతే తీర ప్రాంత ప్రజలు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగి ఉల్లూరి సత్యనారాయణ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెక్క వెంకట రామారావు, గ్రామస్తులు అంగాడి గోవింద్, పంతాడి వీరబాబు, పట్టా గోపయ్య, కొల్లు తేజ, కొల్లు సత్య నారాయణ, అంగడి వీర్రాజు, అంగాడి నరసింహమూర్తి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అధికారుల సేవలపై సమీక్ష



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఛాంబర్‌లో పెద్దాపురం డివిజనల్ అభివృద్ధి అధికారి ఎం శ్యామల ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామములలో పనిచేసే పంచాయితీ అభివృద్ధి అధికారులతో మండలంలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమముల అమలుపై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు, అక్షర ఆంధ్ర రిజిస్ట్రేషన్లు, తల్లికి వందనం, యు ఎస్ ఎఫ్ సర్వే, పి.జి.ఆర్.ఎస్, సిటిజన్ ఫీడ్ బ్యాక్, పి.పి.పి, ఎన్ పి సి ఎల్, కౌశలం, వాట్సప్ గవర్నర్స్, సిటిజెన్ ఈ కె వై సీ, స్వచ్ఛ రథం, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ అంశాలపై సిబ్బందిని సమీక్షించి పలు సూచనలు చేశారు. అలాగే జూలై 31 నాటికి ప్రతి స్వర్ణ గ్రామము నుంచి 5 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోడానికి 5గురు మార్గదర్శకులను గుర్తించాలని ఆమె ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ ఎంపిడివో (పిఆర్) జి వి శేఖర్ రెడ్డి, ఏవో ఎం సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

# హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ.. ప్రేమ, పెళ్లి బంధానికి 33 ఏళ్లు!



టాలీవుడ్‌లోని ఎవర్ గ్రీన్ అండ్ మోస్ట్ బ్యూటిఫుల్ కపుల్స్ అనగానే మనకు టక్కున గుర్తొచ్చే పేరు అక్కినేని నాగార్జున, అమల. 1992 జూన్ 11న వివాహ బంధంతో ఒకటైన ఈ జంట.. నేటితో విజయవంతంగా 34వ వసంతంలోకి అడుగు పెట్టింది. ఈ ప్రత్యేకమైన రోజున అన్నపూర్ణ స్టూడియోస్‌తో పాటు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఈ 'కింగ్ అండ్ క్వీన్'కు హార్టికల్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వీరి క్యూట్ లవ్ స్టోరీ నెట్టింట వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం. రీళ్లపై మొదలైన రియల్ ప్రేమ కథ: నాగార్జున, అమల కాంబినేషన్‌కు అప్పట్లో వెండితెరపై విపరీతమైన క్రేజ్ ఉండేది. "స్వాతి ముత్యపు జల్లులలో" అంటూ 'ప్రేమ యుద్ధం' చేశారు, "హలో గురూ ప్రేమకోసమేరో ఈ జీవితం" అంటూ డ్యుయెట్లు పాడుకున్నారు. ఇక అలా సినిమాల్లో కలిసి నటిస్తున్న సమయంలోనే వీరిద్దరి మధ్య మంచి కెమిస్ట్రీ కుదిరింది. అయితే అందరికంటే ముందుగా నాగార్జునగారే అమలగారి ప్రేమలో పడ్డారట. అమల కన్నీళ్లతో కింగ్ హృదయం గెలిచింది. ఒకరోజు సినిమా సెట్‌లో జరిగిన చిన్న సంఘటన వీరిద్దరిని దగ్గర చేసింది. ఆ రోజు అమల గారు షూటింగ్ రాలేదట, బాధపడుతూ క్యారవాన్‌లో వున్నారట, అది చూసిన నాగార్జున లోపలికి వెళ్లి కారణం అడగ్గా.. ఆ సీన్‌లో తను వేసుకున్న బట్టలు కంఫర్ట్‌గా లేవని చెప్పారట. ఇక వెంటనే నాగ్ స్పందిస్తూ.. "నువ్వు బాధపడకు, నేనే స్వయంగా డైరెక్టర్‌తో మాట్లాడి డ్రెస్ మారుస్తాను" అని అండగా నిలిచారు. నాగార్జున గారి ఆ మంచితనమే అమల గారి మనసును గెలుచుకుంది.

అమెరికా ట్రిప్‌లో అకస్మాత్తుగా ప్రపోజల్: ఇక ఫ్రెండ్స్ నుండి లవర్స్‌గా మారిన వీరు.. ఒకరోజు కలిసి అమెరికా ట్రిప్‌కు వెళ్లారు. అక్కడే నాగార్జునగారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా అమలగారికి పెళ్లి ప్రపోజల్ పెట్టారు. దీని గురించి అమలగారు ఒక ఇంటర్వ్యూలో చెప్తూ.. "ఆయన చాలా అకస్మాత్తుగా ప్రపోజ్ చేశారు. నేను ఎగ్జైట్‌మెంట్‌లోనే.. మనం హైదరాబాద్ షిఫ్ట్ అయిపోతామా? నేను పెళ్లి తర్వాత కూడా వర్క్ చేయవచ్చా? అని అడిగాను. దానికి ఆయన నువ్వు నీకు నచ్చింది చేయొచ్చు అని చెప్పారు" అంటూ ఆ మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.


చెన్నైలో సింపుల్‌గా పెళ్లి.. అఖిల్ ఎంట్రీ: అమెరికాలో అంత గ్రాండ్‌గా ప్రపోజ్ చేసిన నాగార్జున, పెళ్లి మాత్రం చాలా సింపుల్‌గా ప్లాన్ చేశారు. 1992 జూన్ 11న చెన్నైలో అత్యంత ఆప్తుల మధ్య వీరి వివాహం చాలా సాదాసీదాగా జరిగింది. ఇక ఇద్దరూ కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే పెళ్లి చేసుకోవడంతో అప్పట్లో ఇదొక హాట్ టాపిక్. ఇక పెళ్లయిన రెండేళ్ల తర్వాత వీరికి అఖిల్ అక్కినేని జన్మించారు. నేటికీ ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆదర్శ దంపతులుగా సాగిపోతున్నారు. స్క్రీన్‌పై డ్యుయెట్స్ పాడుకున్న ఈ ప్రేమపక్షులు.. నిజ జీవితంలో పెళ్లి చేసుకోవాలనే 'నిర్ణయం' తీసుకుని నేటికి 34 ఏళ్లు పూర్తయ్యాయి. కాలం మారినా వీరిద్దరి మధ్య ప్రేమ, అనుబంధం మాత్రం మారలేదు. అందుకే అభిమానులంతా ఈ జంటను చూసి మురిసిపోతూ పండుగ చేసుకుంటున్నారు. ఎందరికో ఇన్స్పిరేషన్‌గా నిలుస్తున్న నాగార్జున, అమల గారు ఇలాగే ఎప్పటికీ సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

# ఐస్ బ్లూ డ్రెస్‌లో మృణాల్ కొత్త లుక్.. ఫ్యాషన్ సెన్స్‌కి కేరాఫ్ అడ్రస్!



హను రాఘవ పూడి దర్శకత్వంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నేరుగా తెలుగులో చేసిన చిత్రం సీత రామం. ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాగూర్. సీతా మహాలక్ష్మి పాత్రలో చీరకట్టులో సాంప్రదాయంగా కనిపించి తన అద్భుతమైన నటనతో అందరిని మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా సీత పాత్రలో మృణాల్ ఒదిగిపోయింది. ఈమె నటనకు అభిమానులు మంత్రముగ్ధులు కాగా విమర్శకులు ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా ఈ సినిమా అప్పట్లో కలెక్షన్ వర్షం కురిపించి.. దుల్కర్‌కు హీరోగా తెలుగులో ఒక స్థానాన్ని కల్పించింది. హీరోయిన్గా తెలుగు ప్రేక్షకుల హృదయాలను సొంతం చేసుకున్న మృణాల్.. ఈ సినిమా తర్వాత శౌర్యువ్ (తొలి పరిచయం) దర్శకత్వంలో నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో జ్యోత్స్న పాత్రతో మరోసారి అభిమానుల హృదయాలను దోచుకుంది. ఈ సినిమా తర్వాత ఈమె చేసినది ఫ్యామిలీ స్టార్ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. ఇక ఈ సినిమా డిజాస్టర్ కావడంతో కొంతకాలం టాలీవుడ్‌కి దూరమైన ఈమెకు తెలుగులో అవకాశాలు లభించడం కష్టమే అనే కామెంట్లు వినిపిస్తున్న సమయంలో సడన్గా అడివి శేష్ డెకాయిట్ మూవీ నుండి శృతిహాసన్ తప్పుకోవడంతో ఆ స్థానం ఈమెకు లభించింది. అలా వచ్చిన అవకాశాన్ని ఒడిసి పట్టుకున్న ఈమె.. ఈ సినిమాలో సరస్వతి, జూలియట్ పాత్రలతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా ఈ సినిమాలో జూలియట్ పాత్రకు మంచి మార్కులే పడ్డాయి. ఇక ఇటు బాలీవుడ్‌లో కూడా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. అందులో భాగంగానే వరుణ్ ధావన్, పూజా హెగ్డేలతో కలిసి హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటించింది. జూన్ 5వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అటు ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరవుతూ సందడి చేస్తున్న మృణాల్ లేటెస్ట్ అవుట్ ఫిట్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా ఐస్ బ్లూ కలర్ వెస్ట్రన్ వేర్ ధరించి ఆకట్టుకుంది. డిజైనర్ లేబుల్ నేహా న్వాటా అఫీషియల్ వారి ఐస్ బ్లూ కేఫ్ సెట్ ధరించింది. ఇక ఈ డ్రెస్ విషయానికి వస్తే చేతితో ఎంబ్రాయిడరీ చేసిన స్లీవ్ లెస్ లేత నీలిరంగు జాకెట్ ధరించింది. ఇక దీనిపై క్లిష్టమైన పూలతో సాంప్రదాయంగా చేతితో డిజైన్ చేశారు. ఇక దీనికి కాంబినేషన్లో వదులుగా ఉండే హై వేస్టేడ్ ఆర్గాన్జ ట్రేప్ ఫాంట్ ధరించింది. ఇక దీనికి పైన స్లీవ్ లెస్ ఫుల్ లెంత్ కలిగిన కోట్ ధరించి తన మేకోవర్‌ను ఫుల్ ఫిల్ చేసుకుంది. మొత్తానికి అయితే మృణాల్ లేటెస్ట్ ట్రెండీ అవుట్ ఫిట్ ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంటుంది.

# ట్రెండీ అవుట్‌ఫిట్‌లో జియా.. గ్లామర్ ఓవర్ లోడెడ్!



తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ జియా శంకర్. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన గ్లామరస్ ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. షుగర్ అండ్ స్పైస్ అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్, షేర్ చేసిన ట్రెండీ లుక్ ఇప్పుడు కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తూ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం.. అదిరిపోయిన జియా శంకర్ లేటెస్ట్ లుక్: జియా శంకర్ తన తాజా ఫోటోషూట్ కోసం ఎంచుకున్న కలర్ ఫుల్ కాంబినేషన్ అదిరిపోయింది. ఆమె త్రీ-పీస్ కో-ఆర్డ్ సెట్ ధరించి ఎంతో స్టైలిష్‌గా, హాట్‌గా కనిపిస్తోంది. ఇక లైట్ ఎల్లో కలర్ క్రాప్ టాప్, దానికి కాంబినేషన్‌గా ఆలివ్ గ్రీన్ కలర్ హై-వైస్టెడ్ మినీ వ్రాప్ స్కర్ట్ వేసుకుంది. దీనిపై సాఫ్ట్ పింక్ కలర్ లాంగ్ స్లీవ్ కార్డిగాన్ ధరించి, తన గ్లామర్‌తో అందరినీ కట్టిపడేస్తోంది. ఇక ఈ వెస్ట్రన్ లుక్‌లో జియా చార్మింగ్ అండ్ కాన్ఫిడెంట్ లుక్స్ నెటిజన్లకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే.. జియా శంకర్ తన నటన ప్రయాణాన్ని మన టాలీవుడ్ నుంచే మొదలుపెట్టింది.

2013లో వచ్చిన 'ఎంత అందంగా ఉన్నావే' అనే తెలుగు సినిమాతో ఆమె వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత 2018లో వచ్చిన 'హైదరాబాద్ లవ్ స్టోరీ' అనే రొమాంటిక్ కామెడీ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఆ తర్వాత హిందీ టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టి 'మేరి హానికారక్ బీవి', 'కాటేలాల్ అండ్ సన్స్' వంటి సీరియల్స్‌తో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.


బిగ్ బాస్ మరియు మరాఠీ బ్లాక్‌బస్టర్: ఇక కేవలం నటిగానే కాకుండా రియాలిటీ షోస్ ద్వారా కూడా జియా బాగా పాపులర్ అయింది. హిందీ 'బిగ్ బాస్ ఓటీటీ' లో కంటెస్టెంట్‌గా పాల్గొని తన బోల్డ్ అండ్ క్యూట్ ఆటతీరుతో మిలియన్ల కొద్దీ అభిమానులను సంపాదించుకుంది. ఇక 2022లో రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా జంటగా నటించిన మరాఠీ బ్లాక్‌బస్టర్ మూవీ 'వేద్' సినిమాతో మరాఠీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాలో ఆమె చేసిన నటనకు విమర్శకుల నుండి సైతం ప్రశంసలు దక్కాయి.

# లేస్ డ్రెస్‌లో దివి మ్యాజిక్... ఫోటోలు వైరల్!



తెలుగు టాప్ రియాలిటీ షో 'బిగ్ బాస్' ద్వారా ప్రేక్షకుల మనసు దోచుకున్న అందాల భామ దివి వాద్య. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా షేర్ చేసిన గ్లామరస్ ఫోటోలు ఇప్పుడు నెట్టింట మంటలు పుట్టిస్తున్నాయి. డస్టీ పింక్ కలర్ లేస్ డ్రెస్‌లో దివి ఇచ్చిన హాట్ అండ్ క్యూట్ పోజులు అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. "కేవలం నీ గురించే ఆలోచిస్తున్నా!" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. దివి వాద్య తాజా ఫోటోషూట్‌లో సరికొత్త లుక్‌తో మెరిసిపోయింది. దట్టమైన పచ్చని చెట్ల మధ్య, ప్రకృతి ఒడిలో ఆమె దిగిన క్లోజప్ పోర్ట్రెయిట్ ఫోటోలు అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆమె సాఫ్ట్ అండ్ ఇంటెన్స్ కంటిచూపు, ఆ గ్లామరస్ ఎక్స్‌ప్రెషన్స్ చూసేవారిని మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఇక ఈ ఫోటోల్లో దివి కాన్ఫిడెన్స్, నేచురల్ బ్యూటీ స్పష్టంగా కనిపిస్తూ నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. ఈ స్పెషల్ షూట్ కోసం దివి డిజైనర్ డ్రెస్‌ను ఎంచుకుంది. 'ఇక డస్టీ పింక్ కలర్ లేస్ హాల్టర్-నెక్ టాప్‌లో ఆమె ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రముఖ ఫొటోగ్రాఫర్ హైందవి తన కెమెరా నైపుణ్యంతో దివి అందాన్ని మరింత అందంగా స్క్రీన్‌పై ఆవిష్కరించారు.

# జూన్ 13న చిన్మయ అమృత మహోత్సవ్



**విజయనగరం, (రాజధాని వార్తలు):** చిన్మయ మిషన్ విజయ నగరం ఆధ్వర్యంలో జూన్ 13వ తేదీన చిన్మయ అమృత మహో త్సవ్ (75 వసంతాలు) ఘనంగా నిర్వహించనున్నట్లు చిన్మయ మిషన్ విజయనగరం శాఖ అధ్యక్షులు స్వామి విజయానంద సరస్వతి పేర్కొన్నారు. ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడుతూ చిన్మయ అమృత మహోత్సవ్ (75 వసం తాలు)లో భాగంగా జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకముగా నిర్వహిస్తున్న చిన్మయ అమృత యాత్ర విజయనగరం వస్తున్నట్లు పేర్కొన్నారు. 13వ తేదీ ఉదయం 11 గంటలకు చిన్మయ వాహి నికి చిన్మయ మిషన్ సెంటర్ దగ్గర స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశామని, మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కోట ప్రవేశ ద్వారం లోపల చిన్మయ వాహినీ అనే పేరుతో గురుదేవులు స్వయంగా ఉపయోగించిన వస్తువులు) సందర్శనకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు .సాయంత్రం 4 గంటల 30 నిమిషాలు నుండి 5 గంటల వరకు విజయనగరం కోట నుండి లీ ప్యారడైజ్ వేదిక వరకు శోభాయాత్ర నిర్వహి స్తున్నామని, లీ ప్యారడైజ్ కన్వెన్షన్ హాల్‌లో సాయంత్రం 5 గంటల 30 నిమిషాలు నుండిరాత్రి 8 గంటల వరకు బహిరంగ సభ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్మయ మిషన్ గురించి వివరిం చారు. 75 సంవత్సరాలకు పూర్వము 1951 డిశెంబరు 31వ తేదీన స్వామి చిన్మయానందులవారు సనాతన హిందూ వైదిక ధర్మ పునరుద్ధరణకు మొట్టమొదటి జ్ఞానయజ్ఞ ప్రవచనం ప్రారం భించి అలా అంచలంచెలుగా ప్రపంచ వ్యాప్తముగా చిన్మయ మిషన్ సంస్థని విస్తరింపచేశారని, మహత్తరమైన వారి కృషిని గౌరవించడానికి, వారి సందేశాన్ని, అనుగ్రహాన్ని మరియు సాన్ని ధ్యాన్ని యావత్ భారతదేశ పవిత్ర భూభాగమంతటా వ్యాప్తి చేయడానికి 35,000 కిలోమీటర్లు ప్రయాణిస్తూ 295 రోజుల పాటు జరిగే జాతీయ యాత్రే చిన్మయ అమృతయాత్ర అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ మన్నె లింగారావు సెక్రటరీ ఆశపు లింగరాజు, నీరజ మన్నే తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ బహిరంగ సభని విజయవంతం చేయాలి

## - టిడిపి శ్రేణులకు పనబాక లక్ష్మి పిలుపు



**శ్రీకాళహస్తి టౌన్, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసున్న సందర్భంగా తిరుపతిలోని దామినేడు వద్ద జరిగే విజయోత్సవ బహిరంగ సభని టిడిపి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులకు మాజీ కేంద్ర మంత్రి, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం తిరుపతిలోని దామినేడు వద్ద జరిగే విజయోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లు, సర్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయలసీమ జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీలు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు సంవత్సరాల పరిపాలనపై జరిగే బహిరంగ సభను ప్రతి ఒక్కరూ సమన్వయం చేసుకొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సర్ ప్రోగ్రాంపై అవగాహన కార్యక్రమం, అందుకు సంబంధించిన పత్రాలను బూత్ లెవెల్ స్థాయి అధికారులు క్లస్టర్ యూనిట్లతో చర్చించి వారికి ఎటువంటి సహాయం కావాలన్నా పార్టీ కార్యాలయంలో తాము ఎప్పుడు అందుబాటులో ఉంటామని సర్ ప్రోగ్రాంపై ఎవరు నిర్లక్ష్యం చేయకూడదని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ పోస్టల్ అధికారిగా "రవి కుమార్"

**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం పోస్టల్ డివి జన్ పరిధి, వెస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్‌గా టి.రవి కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన ఉపేంద్ర ఈ సందర్భంగా రవికుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రవికుమార్ అనకాపల్లి డివిజన్ చోడవరం సబ్ డివిజన్ నుంచి ఇక్కడికి బదిలీపై విజయనగరం వెస్ట్ సబ్ డివిజ న్‌కు వచ్చారు. సబ్ డివిజన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో అవసరం : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి







**విజయనగరం, (రాజధాని వార్తలు):** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక శ్రీ రాజమన్నార్ గోపాలస్వామి దేవా లయంలో నిర్వహించిన టెంపుల్ యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పాల్గొని యోగాసనాలు చేశారు. దేవాలయ ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన యోగా కార్యక్రమం భక్తులను, ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగా భారతదేశానికి ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని అన్నారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడుతుందని చెప్పారు. జూన్ 21న నిర్వహించనున్న అం తర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయ డానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న యోగా శిక్షణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, యోగా మాస్టర్లు, దేవస్థాన ప్రతినిధులు, భక్తులు మరియు యువత పాల్గొన్నారు.

# జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## - ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి



**గూడూరు, (రాజధాని వార్తలు):** యూనియన్ బ్యాంక్ సహకారంతో స్వయం ఉపాధి పథకం కింద ఆంధ్ర మహిళ మండలి ఆధ్వ ర్యంలో మహిళలకు జ్యూట్ బ్యాగుల తయారీపై శిక్షణ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి వెల్లడించారు. గూడూరు పట్టణంలో ఆంధ్రా మహిళా మండలి సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు మహిళా మండలీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ యూని యన్ బ్యాంక్ వారు స్వయం ఉపాధి పథకం కింద మహిళా మండలికి జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ ప్రాజెక్టును ఇవ్వడం జరిగిందని జ్యూట్ బ్యాగుల తయారీపై ఆసక్తిగల మహిళలు మహిళా మండలి వారిని సంప్రదించి దీన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా శాఖలో జరిగిన నిధుల దుర్వినియోగంపై అధికారులు సమాధానం చెప్పాలి

## - పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం జిల్లా విద్యా శాఖలో యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన మ్యాట్‌లు, టీషర్ట్‌లు కొనుగోలులో జరిగిన నిధుల దుర్వినియోగంపై ఉన్న తాధికారులు సమాధానం చెప్పాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర డిమాండ్ చేశారు. బుధవారం తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ నెలాఖరున జిల్లాలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుని భార్యకు చెందిన యూనిక్ కన్స్ట్రక్షన్ అనే సంస్థ కు జిల్లా విద్యాశాఖ అధికారి రూ. 19,50,000 (పందొమ్మిది లక్షల ఏభై వేల రూపా యలు) యోగా పరికరాలు కొనుగోలు పేరిట చెల్లింపులు జరగా యని, అయితే నేటి వరకు సంబంధించిన పరికరాలు విద్యాశాఖ కు చేరకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిబంధనలు ప్రకారం ఆర్థిక వ్యవహారాలు అదే శాఖకు సంబంధించిన వారితో జరప కూడదు అన్న నిబంధన ఉన్నప్పటికీ, పెద్ద మొత్తంలో కొనుగోలు చేసేందుకు టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసి, పంపిణీ దారులను ఆహ్వానించాలి చేసి ఉన్నప్పటికీ అటువంటి ప్రక్రియ జరగలేదని, తనకు సమాచారం ఉందని అన్నారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారులు సరి అయిన సమాధానం ఇవ్వటం లేదని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను జిల్లా అధికారులు కొనసాగిస్తూ, జిల్లా విద్యాశాఖకు అపకీర్తిని తీసుకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నాయకుడు నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా శాఖలో ఇటు వంటి కార్యక్రమాలు జరగడం శోచనీయమని ఎంత జరుగు తున్నప్పటికీ జిల్లా అధికారులు దీనిపై దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరమైన విషయమని, ఇప్పటికైనా దీనిపై జిల్లా ఉన్న తాధికారులు స్పందించి విచారణ చేపట్టి, చర్యలు తీసుకోవాలని కోరారు.

# జలధార – జల హారతి పనులను వేగవంతం చేయాలి

## - గ్రామ సచివాలయాల్లో పూర్తి స్థాయిలో సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి







**బొండపల్లి, మెంటాడ (గజపతినగరం), (రాజధాని వార్తలు):** జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి బుధవారం బొండపల్లి, మెంటాడ మండలాల్లో ఆకస్మిక పర్యటన నిర్వహించి ఎంపీడీవో కార్యాలయాలు, గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలాల్లో చేపడుతున్న జలధార – జల హారతి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. బొండపల్లి మండలంలో మొత్తం 452 పనులు మంజూరు కాగా, అందులో 181 పనులు పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన పనులు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మెంటాడ మండలంలో మొత్తం 321 పనులు మంజూరు కాగా, అందులో 82 పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన పనులను వేగవంతం చేసి ఈ నెల 25వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల అమలులో నాణ్యత పాటిస్తూ సమయ పాలనతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం మెంటాడ మండలం పిట్టాడ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీసారు. సేవలు పొందుతున్న వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో మెంటాడ తహసీల్దార్ విజయభాస్కరరావు, బొండపల్లి ఎంపీడీవో ఏ. రఘుపతిరావు, మెంటాడ ఎంపీడీవో ఎం.రాము, డ్వామా పీడీ ఎస్.శారద దేవి, ఏపీవో జి.అరుణ, ఇరిగేషన్ ఏ.ఈ రవికుమార్, సచివాలయ కార్యదర్శి వి.రాము తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ-2025 నిర్వహణపై - సీబీఐ దర్యాప్తు జరపాలి : వైయస్ జగన్ డిమాండ్

## - డీఎస్సీ-2025లో అంతులేని అక్రమాలు - దిగ్భ్రాంతికర రీతిలో తండ్రీ కొడుకుల స్కామ్

## - లక్షల మంది నమ్మకాన్ని వమ్ము చేశారు - లోతుగా దర్యాప్తు చేస్తే అనేక విషయాలు : వైయస్ జగన్ స్పష్టీకరణ

వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాల యంలో మీడియాతో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి. రాష్ట్రంలో ఇటీవల కలకలం రేపిన డీఎస్సీ-2025 స్కామ్‌పై సుదీర్ఘంగా మాట్లాడిన వైయస్ జగన్. గతంలో ఎప్పుడూ జరగని రీతిలో డీఎస్సీ స్కామ్. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీలో అంతా ఇష్టారాజ్యం. నియమావళి మారుస్తూ కొత్తగా రెండు జీఓలు. పరీక్ష లేకుండానే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ. పతకాలు సాధించకున్నా క్రీడా పోటీలో పాల్గొంటే చాలు! సర్టిఫికెట్స్ ఇచ్చిందీ వారే. ధృవీకరిం చింది వారే. అన్ని గేట్లు ఓపెన్ చేసి తమ వారికి ఉద్యోగాలు. ఆ తర్వాత గేట్స్ క్లోజ్. కొత్తగా మూడు జీఓలు. వాటితో అంతకు ముందు తెచ్చిన 2 జీఓలు రద్దు. వైయస్ జగన్ వెల్లడి. మా ప్రభుత్వంలో ఒకే విడతలో 1.30 లక్షల ఉద్యోగాలు. అధికా రంలోకి వచ్చిన 50 రోజుల్లోనే నోటిఫికేషన్. 5 నెలల్లోనే ఉద్యోగాల భర్తీ. ఎక్కడా ఏ ఆరోపణ లేదు. అంత పారదర్శకంగా, పక్కాగా అన్ని ఉద్యోగాల భర్తీ. మెగా డీఎస్సీ పేరుతో చంద్రబాబు పచ్చి దగా. ఆ 16 వేల ఉద్యోగాల్లో కూడా 6 వేల ఉద్యోగాలు పాతవి. మా ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ ఇచ్చాం. వాటిని రద్దు చేసి, ఆలస్యం చేసిన చంద్రబాబు. తన ఖాతాలో వేసు కుంటూ, దానికి మెగా అని పేరు. అంతులేని అక్రమాలు చేసి అర్హులైన వారికి అన్యాయం. గుర్తు చేసిన వైయస్ జగన్. ఇప్పటికైనా చంద్రబాబు తన వైఖరి మార్చుకోవాలి. జెన్‌జీ అన్నీ చూస్తోంది. జెన్ ఆల్ఫా కూడా వచ్చింది. లక్షలాది కాక్రోచ్‌లు వచ్చేస్తాయి. అన్నీ ఎండగడతాయి. రాష్ట్రంలోనూ కాక్రోచ్‌లు పుడతాయి. వస్తాయి. వాటిలో జగన్‌కూడా ఒక కాక్రోచ్ అవుతాడు. తేల్చి చెప్పిన వైయస్ జగన్. 'వెన్నుపోటుకు రెండేళ్లు' 12వ తేదీన నిరసనలు. రాష్ట్రమంతా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమం. అందులో డీఎస్సీ స్కామ్‌పైనా ప్రస్తావన. ప్రభుత్వ అవినీతిపై ప్రజలకు వివరించే ప్రయత్నం. నిరసన కార్యక్రమంలో ప్లకార్డులతో ప్రదర్శన. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులన్నీ పాల్గొనాలి. ప్రెస్‌మీట్‌లో వైయస్ జగన్ పిలుపు.

**తాడేపల్లి, (రాజధాని వార్తలు):** తొలి సంతకం అంటూ నానా హడావిడి చేసి టీచర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన డీఎస్సీ-2025లో గతంలో ఎన్నడూ లేని, వినని విధంగా సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు అక్రమాలకు పాల్పడ్డారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆక్షేపించారు. లక్షలాది అభ్యర్థులు, నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేసి, ఇష్టారాజ్యంగా నిర్వహించిన పరీక్ష, అభ్యర్థుల ఎంపికపై సీబీఐతో దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడు ఇంకా అనేక విషయాలు బయటకొస్తాయని ఆయన చెప్పారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, అందుకోసం కొత్తగా జీఓలు తెచ్చారని వైయస్ జగన్ తెలిపారు. తమ పని పూర్తి చేసుకోగానే, మరో మూడు జీఓలు జారీ చేసి, ఆ రెండు కొత్త జీఓలు రద్దు చేశారని వెల్లడించారు. పరీక్ష లేకుండానే, పతకాలు సాధించకున్నా.. కేవలం క్రీడా పోటీలో పాల్గొంటే చాలు అంటూ కొత్త నియమావళిలో ఉద్యోగాలు భర్తీ చేశారన్న ఆయన, సర్టిఫికెట్స్ ఇచ్చిందీ వారే, ధృవీకరించింది వారే అని గుర్తు చేశారు. ఒక్కో టీచర్ పోస్టు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అమ్ముకున్నారన్న ఆయన, దానికి సంబంధించి.. ఒక ఆడియో, వీడియో క్లిప్ ప్రదర్శించారు. అందుకే డీఎస్సీ-2025పై సీబీఐ దర్యాప్తు డిమాండ్ చేస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శ్రీ వైయస్ జగన్ వెల్లడించారు. ప్రెస్‌మీట్‌లో వైయస్ జగన్ ఇంకా ఏమేం మాట్లాడారంటే..:

డీఎస్సీ పరీక్ష నిర్వహణ విధానం షాకింగ్:

చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకుని నిర్వహించిన డీఎస్సీ (డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ) పరీక్ష విధానం చూస్తే నిజంగా షాకింగ్. అంత అలార్మింగ్ లెవల్స్‌లోకి షాక్ అనేది పోతుంది. లక్షల మంది అభ్యర్థులు పెట్టుకున్న నమ్మకాన్ని చంద్రబాబుగారు వమ్ము చేస్తూ, స్కాములు చేస్తూ, ప్రతిభావంతుల జీవితాలను దారుణంగా దెబ్బ తీసిన పరిస్థితులు ఈరోజు రాష్ట్రంలో చూస్తున్నాం. ఇంత ఘోరంగా రిక్రూట్‌మెంట్ జరగడం అనేది బహుశా ఆంధ్ర చరిత్రలో ఎప్పుడైనా జరిగిందో లేదో నాకైతే తెలియదు. చంద్రబాబు, ఆయన సుపుత్రుడు లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఉంటూ ఇద్దరూ కలిసి చాలా దారుణంగా వ్యవహరించిన పరిస్థితులు రాష్ట్రంలో చోటు చేసుకున్నాయి.

దగా. మోసం. అబద్ధాలు. స్కామ్. ఇవే కనిపిస్తాయి:

నిజంగా చంద్రబాబునాయుడుగారిని ఒకసారి గమనిస్తే ఒక అబద్ధానికి, మోసానికి, ఓ వెన్నుపోటుకు, ఓ దగాకు, ఓ స్కాముకు.. వీటికి చొక్కా, ప్యాంటు తగిలిస్తే కనిపించేది చంద్రబాబే. చంద్రబాబునాయుడు రాజకీయ జీవితం చూసినా, ఈ రెండేళ్లలో ఆయన సూపర్ సిక్సులు, సూపర్ సెవెన్లు చూసినా, తానిచ్చిన మేనిఫెస్టో హామీలు ఇంకా లోతుగా చూసినా, ఇవాళ టీచర్ల రిక్రూట్‌మెంట్ చూసినా మనకు కనిపించేవి ఇవే. దగా, మోసం, అబద్ధాలు, స్కామ్.

'మెగా' డీఎస్సీ. పేరులోనే మోసం:

చంద్రబాబునాయుడు రాగానే తొలి సంతకాలు అంటూ 5 సంతకాలు చేశారు. వాటికి నానా హంగామా, ఆర్భాటం కూడా చేశారు. అందులో మెగా డీఎస్సీ కూడా ఒకటి. మెగా అనేది ఏమిటో నాకైతే అర్థం కాదు. ఎందుకంటే అందులో 6,100 ఉద్యోగాలకు మా ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ ఇచ్చాం. ఆ నోటిఫికేషన్‌ను చంద్రబాబుగారు రద్దు చేసి, ఆ తర్వాత ఆలస్యం కూడా చేసి, అంతకు ముందు మేం ఇచ్చిన ఆ 6,100 పోస్టులు కూడా కలిపి మొత్తంగా ఒక 16 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ నోటిఫికేషన్‌లో చివరకు లీకులు చూస్తున్నాం. అక్రమాలు చూస్తున్నాం. స్కాములు చూస్తున్నాం. అవకతవకలు చూస్తున్నాం. మరోవైపు తనంతట తానే సెల్ఫ్ సర్టిఫికెట్లు చాలా ఇచ్చుకుంటుంటాడు. రికార్డు అంటాడు. మెగా అంటాడు. రకరకాల పద్ధతులు, రకరకాల మాటలు మాట్లాడతాడు.

రికార్డు అంటే ఏమిటో నేను చెబుతా:



అయ్యా చంద్రబాబు రికార్డు అంటే ఏమిటో నేను ఒకసారి చెబుతా తెలుసుకొండి. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో రాష్ట్ర చరిత్రలో కానీ, దేశ చరిత్రలో కానీ కనీవినీ ఎరుగని రీతిలో ఒకే నోటిఫికేషన్‌తో ఒకే టైమ్‌లో 1.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసిన చరిత్ర. అలా ఈ రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ ఎక్కడైనా జరిగిందా? ఒక్క వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో మాత్రమే జరిగిందని గర్వంగా చెప్పగలుగుతాను. రికార్డు అంటే ఇదీ అని కూడా చెప్పగలుగుతాను. గ్రామ స్వరాజ్య సాధన. సుపరిపాలన. ఈ రెండూ లక్ష్య సాధనగా ఉద్యోగాల చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయం రాశాం మేం. ఎవరూ బద్దలు కొట్టలేని ఓ రికార్డును సృష్టించాం. 2019, మే 30న నేను సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తే.. ఆ తర్వాత 50 రోజుల్లోనే అంటే జూలై 19న జీవో ఇచ్చాం. జూలై 25 నుంచి 27 మధ్య నోటిఫికేషన్ ఇచ్చాం. జూలై 27 నుంచి ఆగస్టు 10 వరకు అప్లికేషన్లు తీసుకున్నాం. సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు పరీక్షలు నిర్వహించాం. 2,800 సెంటర్లలో 19 లక్షల మంది పరీక్షలు రాశారు. ఎక్కడా కూడా ఒక్క తప్పు జరగలేదు. ఎలాంటి లోపాలు లేకుండా అందరి విశ్వాసాలను పొందుతూ ఏకంగా 1.30 లక్షల శాశ్వత ఉద్యోగాలు మా ప్రభుత్వంలో ఇవ్వడం జరిగింది. అప్పుడు ఉద్యోగం పొందిన వారంతా ఇప్పుడు మనకళ్ల ఎదుటే కనిపిస్తున్నారు. మన గ్రామాల్లోనే మన ఇళ్లకు సేవలందిస్తూ సచివాలయాల్లో కనిపిస్తున్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికల్లా మొత్తం ప్రక్రియ పూర్తి చేశాం. అంటే మే 30 నుంచి అక్టోబర్ 2 దాకా మొత్తం ప్రక్రియనే పూర్తి చేయగలిగాం అంటే కేవలం నాలుగు నెలలు. నాలుగు నెలల్లోనే అత్యంత పారదర్శకంగా, ఒక్క తప్పు కూడా జరగకుండా ఎలాంటి లోపాలూ లేకుండా ఓ చరిత్ర సృష్టించాం.

మెగా డీఎస్సీ స్కామ్. ఎందరికో రోదన:

మెగా డీఎస్సీ పేరుతో ఈయన (చంద్రబాబు) నిర్వహించిన ఈ 16 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై ఎంతో మంది ఆవేదనతో ఉన్నారు. వీళ్లు చేసిన గోల్ మాల్ వ్యవహారాలతో, వీళ్లు చేసిన స్కాముల నిర్వాకం వల్ల ఎంత మంది కన్నీళ్లు పెడుతున్నారో ఈ రాష్ట్రంలో కనిపిస్తోంది. నిజంగా ఎంత మంది రోదిస్తున్నారనేది కూడా కనిపిస్తోంది. ప్రభుత్వం అంటే ఒక భరోసా. అలాంటి భరోసా ఈరోజు పోయిన పరిస్థితిలో ఈ రాష్ట్రంలో మన పిల్లలు, జెన్ జీ పిల్లలు కొట్టుమిట్టాడుతున్నారు.

6 పర్వాలుగా డీఎస్సీ స్కామ్:

మెగా డీఎస్సీ స్కామ్‌లో జరిగిన అక్రమాలు, అవకతవకలను నేను 6 పాయింట్లుగా విభజించి చెబుతాను. ప్రతి పాయింట్ లోనూ స్కాము ఎలా జరిగింది, ఏ స్థాయిలో జరిగింది అన్నది వివరిస్తాను.

తొలి పర్వం:

ఒక్క డీఎస్సీ మాత్రమే కాదు. ఏ పరీక్ష, ఏ పేపర్ తయారీలో అయినా, ప్రశ్నలు అప్‌లోడ్ చేయడం, డిజిటల్ నిర్వహణ అన్నీ కూడా చాలా గోప్యంగా జరగాలి. అలాగే జరుగుతాయి. కానీ ఈ ప్రభుత్వంలో ఈ రహస్య ప్రక్రియ కాస్తా ఏమైందనేది ఒకసారి గమనించండి. డీఎస్సీ క్వశ్చన్ పేపర్లను ఎస్‌సీఈఆర్‌టీ అంటే 'స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్' వాళ్లు తయారు చేస్తారు. పరీక్ష నిర్వహణ బాధ్యత డీఎస్సీ కన్వీనర్ చూస్తారు. ఒకటి ప్రిపరేషన్, ఒకటి నిర్వహణ. కానీ చంద్రబాబు ప్రభుత్వంలో డీఎస్సీ కన్వీనర్‌ను పక్కన పెట్టేశారు. క్వశ్చన్ పేపర్ తయారీ, ప్లస్ పరీక్షల నిర్వహణ.. ఈ రెండు బాధ్యతలను కూడా ఒకరికే ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌కే అప్పగించారు. అప్పుడే స్కామ్‌కు బీజం పడింది. అలా డీఎస్సీ పరీక్షల్లోనే పారదర్శకతను దెబ్బ తీశారు. అక్రమాలకు ఉద్దేశపూర్వకంగానే ఇక్కడి నుంచి ఆజ్యం పోశారు. చాలా గోప్యంగా జరగాల్సిన ప్రశ్నపత్రం తయారీని, దాన్ని అప్‌లోడ్ చేసే పనిని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల చేతుల్లో పెట్టకూడదని తెలిసి కూడా, అవసరం అయితే నేరం ఈజీగా వారిపై వేయొచ్చు అనే దుర్బుద్ధితో అని కూడా అనుకోవచ్చు. ఏకంగా ఈ ప్రక్రియను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో చేయించారు. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటో తెలుసా?.

అతి పెద్ద స్కామ్‌కు సాక్ష్యం కాదా?:

అలా పని చేసిన ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగి డీఎస్సీ పరీక్షల్లో సోషల్ స్టడీస్ విభాగంలో కృష్ణా జిల్లా టాపర్. ఫస్ట్ ర్యాంకర్. అంతటితో ఆగిపోలేదు. టీజీటీ అంటే ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ తెలుగు పరీక్షలో జోన్-2 లో ఆరో ర్యాంక్ సాధించాడు. అతడి పేరు పురమ నవీన్. తండ్రి రాధాకృష్ణ. ఒకే వ్యక్తి పరీక్ష నిర్వహణ వ్యవస్థలో ఉండటం. అదే వ్యక్తికి అవే పరీక్షల్లో టాప్ ర్యాంకులు రావడం.. నిజంగా ఇది అతిపెద్ద స్కాముకు సాక్ష్యం కాదా? అని అడుగుతున్నా. అక్కడి నుంచి ఇంకెంత మందికి పేపర్ లీకైందో? అది లోతుగా పోతే తెలుస్తుంది. అందుకే దీన్ని గట్టిగా ప్రశ్నిస్తూ, మరోవైపు సీబీఐ దర్యాప్తు కోరుతున్నాం.

అతడికి ఉద్యోగం ఎందుకివ్వలేదు?

ఇంకా ఇవన్నీ ఎందుకు చేశారు?:

ఒకవేళ ఈ అభ్యర్థి (పి.నవీన్) మెరిట్‌లో ర్యాంకు సాధించాడని మీరు భావించి ఉంటే అతనికి మీరు ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు? ఇదొక మిస్టరీ.. అంటే తప్పు జరిగిందని అనిపిస్తోంది కదా? అతడి ఐడీ కనిపించకుండా చేశారు. అతని డేటాను మాయం చేశారు. సెకండ్ మెరిట్ లిస్టును కూడా ఒక సారి పరిశీలిస్తే.. మెరిట్ లిస్టులో ఇష్టానుసారంగా మార్పులు చేశారు. ఆయన పేరు లేదు. అంటే తప్పు జరిగిందనే కదా? అతని డేటాను ఎందుకు మాయం చేశారు? మెరిట్ లిస్టు నుంచి అతని పేరును ఎందుకు తొలగించారు? అతనికి కాల్ లెటర్ ఎందుకు పంపలేదు? మరి చివరికి ఏం జరిగింది అంటే.. ఆ నవీన్ తనకు ఎందుకు ఉద్యోగం ఇవ్వలేదని కోర్టుకు వెళ్లాడు.

తప్పుల మీద తప్పులు:

ఒకటి. కీలక బాధ్యతలను ఔట్ సోర్స్ ఉద్యోగులకు ఇవ్వడం, రెండు. అతనికి టాప్ ర్యాంకు వచ్చినా కూడా పోస్టు ఇవ్వకపోవడం, మూడు.. అతని వివరాలు మాయం చేయడం. అసలు ఏ తప్పులు జరగకపోతే ఇవన్నీ ఎందుకు జరిగాయి? అంటే దీని అర్థం పేపర్ లీక్ అయినట్టేగా? మీరు కూడా ఒప్పుకున్నట్టేగా? ఈ లీక్ ఇంతటితో ఆగిపోయిందా? ఇంకా ఎంత లోతులోకి పోయింది. ఎంతమందికి ఈ లీక్డ్ పేపర్ చేరింది?. వారిలో ఎంత మంది పరీక్షలు రాశారు? ఇవన్నీ కూడా రావాల్సిన సమాధానాలు. వీటన్నింటినీ నవీన్ తన పిటిషన్‌లో ప్రస్తావించారు. మరి ప్రభుత్వం ఏం చెబుతోంది? వింటే అశ్చర్యం కలుగుతుంది: ఈ ప్రశ్నలకు చంద్రబాబు ప్రభుత్వం చెబుతున్న కారణాలేమిటో తెలుసా?. వింటే అవి చాలా హాస్యాస్పదంగా ఉన్నాయి. ఈ ఫస్ట్ ర్యాంకు సాధించిన వ్యక్తి సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు రాలేదంట!. అందుకే అతనికి ఉద్యోగం ఇవ్వలేదంట!. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు అతను రాకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లాడు? ఫస్ట్ ర్యాంకు సాధించిన వ్యక్తి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు రాలేదు కాబట్టి పోస్టు ఇవ్వలేదంటారు. మెరిట్ లిస్టులో పేరు తీసేసి.. అతని డేటాను మాయం చేసి.. కాల్ లెటర్ ఇవ్వకుండా చేస్తే.. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అతను ఎలా వస్తాడు? మీరు కాల్ లెటర్ పంపిస్తేనే కదా.. అతను వెరిఫికేషన్‌కు రాగలిగేది. మీరు చెప్పేవన్నీ కాకమ్మ కబుర్లని అతడు కోర్టుకు వెళ్లిన అఫిడవిట్ ను చూస్తే ఇట్టే అర్థమవుతాయి. ఇలా చెవుల్లో పువ్వులు పెడుతూ.. పేపర్ లీకును దాచిపెట్టడానికి నానా అగచాట్లు పడుతున్నారు.

సీబీఐ దర్యాప్తు మాత్రమే కావాలి. ఎందుకంటే..?:

డీఎస్సీ పరీక్షల పేపర్ తయారీలో ఎవరెవరున్నారు? డిజిటల్ యాక్సెస్ ఎవరెవరి చేతుల్లో ఉంది. ఎంతమందికి లీక్ వెళ్లింది. ఎంత ముడుపులు చేతులు మారాయి? ఇవన్నీ తేలాలి. అందుకే సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కారణమేమంటే ఈ రాష్ట్రంలో చంద్రబాబే పోలీసు.. చంద్రబాబే లాయరు. ఆయన ఆదేశాలతో ఆయనే వ్యవహారాలను పర్యవేక్షిస్తాడు. అధికారం ఉన్నది ఆయన చేతుల్లోనే.. అధికారులు రిపోర్టు చేసేది ఆయనకే. ఆయన కొడుకే విద్యా శాఖ మంత్రి. మరి నిజాలు బయటికి రావాలంటే, విచారణ నిజాయితీగా జరగాలంటే సీబీఐ లాంటి థర్డ్ పార్టీ ఏజెన్సీ వస్తేనే కదా సాధ్యమవుతుంది. అప్పుడే కదా రాష్ట్రంలో ఎవరికైనా వ్యవస్థలపై నమ్మకం కలిగేది.

పర్వం-2 నిబంధనలకు పాతర వేశారు:

ఉద్యోగాలకు సంబంధించి ఎలాంటి పోటీ పరీక్ష ఫలితం అయినా, పబ్లిక్ ఎగ్జామ్స్ అయినా కూడా ఆ పరీక్షలకు సంబంధించి పారదర్శకంగా మెరిట్ లిస్టులు ప్రదర్శిస్తారు. యూపీఎస్సీ నుంచి ఏది తీసుకున్నా కూడా అదే విధానం. కానీ, చంద్రబాబుగారి డీఎస్సీ దానికి పూర్తిగా విరుద్ధం. డీఎస్సీ అంటే జిల్లా కలెక్టర్ పరిధి. పబ్లిక్ డొమెయిన్‌లో డిస్ ప్లేలో పెడతారు. కానీ ఈసారి మెరిట్ లిస్టులు లేవు. కలెక్టర్ల కార్యాలయాల్లో ఎక్కడా డిస్ ప్లేలు లేవు. మార్కులు లేవు. ర్యాంకులు లేవు. కటాఫ్‌లు తెలియవు. సెలెక్టెడ్ అభ్యర్థులకు మాత్రమే కాల్ లెటర్లు పంపించారు. నిజానికి డీఎస్సీ.. డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ కలెక్టర్ ఆధ్వర్యంలో పని చేస్తుంది. అన్నీ కలెక్టర్ల ఆధ్వర్యంలోనే జరుగుతాయి. కానీ కలెక్టర్ల కార్యాలయాల్లో మెరిట్ లిస్టులు పెట్టలేదు. డిస్ ప్లేలు లేవు. మొత్తం వ్యవస్థను కేంద్రీకృతం చేశారు. దానికి ఆన్‌లైన్ అని పేరు పెట్టారు. నిజంగా ఈ మాదిరిగా ఆన్‌లైన్ అని పేరు పెట్టి గందరగోళం సృష్టించారు. ఈ మాదిరిగా మెరిట్ లిస్టులు లేవు. మార్కులు లేవు. ర్యాంకులు లేవు. కటాఫ్‌లు, డిస్ ప్లేలు లేవు. అభ్యర్థులకు ఏమైనా అనుమానాలొచ్చి కలెక్టర్ల కార్యాలయాలకు వస్తే.. పైకి (కమిషనర్ ఆఫీస్) పోండి అంటారు. వారు అన్ని ఖర్చులు పెట్టుకుని కిందా మీదా పడి ఇక్కడికి వస్తే వీళ్లేమంటారు. మాకు సంబంధం లేదు. కలెక్టర్ ఆఫీస్‌కే పొమ్మని చెబుతారు. అలా ఎందరో తిరిగారు. సాధారణంగా కటాఫ్ మార్కులు రోస్టర్ ఆధారంగా డిస్‌ప్లేలో పెడతారు. ఎవరికైనా సందేహం కలిగితే కలెక్టర్ల కార్యాలయాలకు వెళితే అక్కడ క్లియర్ చేస్తారు. కానీ, ఈ డీఎస్సీలో అందుకు అవకాశం లేకుండా పోయింది.

సెలక్షన్ రూల్స్‌లో స్పష్టంగా ఉన్నా..:

కానీ, ఇక్కడ ఆ ప్రక్రియ మొత్తం సున్నా. కేవలం ఎంపికైన అభ్యర్థులకు మాత్రమే మెసేజ్‌లు వెళ్లాయి. వాళ్లకు మాత్రమే కాల్ లెటర్స్ వచ్చాయి. అది కూడా 1:1 పద్ధతిలో. ఒక ఉద్యోగానికి ఒకరిని మాత్రమే పిలిచారు. అంటే నువ్వు సెలెక్టు అయ్యావు అనేగా అర్థం. సెలక్షన్ రూల్స్‌లో రూల్ నెం:20 క్లియర్ కట్‌గా అదే చెబుతుంది. ఆ సెలక్షన్ రూల్స్ ఒకసారి గమనిస్తే, అన్నీ క్లియర్‌గా ఉన్నాయి. అన్ని జీవోలు పరిగణలోకి తీసుకుని మెరిట్ కం రోస్టర్ లిస్ట్ ప్రిపేర్ చేసినట్టు చెబుతున్నారు. అయితే జీఓ నెం:4 ప్రకారం, ఆ రూల్స్ కూడా పరిగణలోకి తీసుకుని 1:1 పద్ధతిలో కాల్ లెటర్ పంపించిన తర్వాత సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి జెన్యూన్‌గా ఉంటే ఉద్యోగం ఇవ్వాలని స్పష్టంగా ఉంది. 1:1 పద్ధతిలో కాల్ లెటర్లు పంపించి అభ్యర్థులను పిల్చారంటే ఒక పోస్టుకు ఒక అభ్యర్థి అనే కదా అర్థం?.

ప్రభుత్వానికి అన్నీ తెలుసు:

ముందుగానే గవర్నమెంట్ మెరిట్, రోస్టర్, వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్.. ఇవన్నీ చూశాకనే కాల్ లెటర్లు జారీ చేసినట్టు రూల్ నెం:20 ప్రొసీజర్‌లో కూడా క్లియర్‌గా రాశారు. ఎందుకంటే అభ్యర్థులకు ఎన్ని మార్కులు వచ్చాయో వారికి తెలుసు కాబట్టి. అలాగే వారు ఓపెన్‌లోకి వస్తారా? రిజర్వేషన్‌లోకి వస్తారా? లేదా? అన్నది వారికి తెలుసు కాబట్టి. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లు వారికి తెలుసు కాబట్టి. వాటిలో ఎన్ని ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ పోస్టులు ఉన్నాయో కూడా వారికి తెలుసు కాబట్టి ఉమెన్స్ కేటగిరీ కింద కూడా ఎన్ని పోస్టులు ఉన్నాయో కూడా వారికి తెలుసు కాబట్టి. స్పోర్ట్స్ కేటగిరి, దివ్యాంగుల కేటగిరీ, ఎక్స్ సర్వీస్‌మెన్ కేటగిరీ కోటా కింద ఎన్ని పోస్టులున్నాయో కూడా వారికి తెలుసు కాబట్టి.. అంటే ఎలా చూసినా, ప్రభుత్వానికి అన్నీ ముందే తెలుసు.

ఉద్యోగం ఇవ్వలేదు. రిజెక్ట్ లిస్టులోనూ పేరు లేదు:

ర్యాంకులు, రిజర్వేషన్లు ఆధారంగా ఎవరు ఏ కోటా కిందకు వస్తారు? వారి ర్యాంకులు ఏమిటి అన్న విషయాలన్నీ ముందుగానే తెలుసు కాబట్టి 1:1 పద్ధతిలో పిలిచారు. పిలిచిన తర్వాత సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదంటే దాని అర్థం ఏమిటి? ఎవరి కోసం వీరిని డ్రాప్ చేశారు? ఆశ్చర్యమేమిటంటే వెరిఫికేషన్‌లో సర్టిఫికెట్లు అన్ని సరైనవేనని నిర్ధారించిన తర్వాత కూడా ఉద్యోగం రాలేదన్న ప్రశ్న ఒకటైతే, రిజెక్టు లిస్టులో కూడా వీరి పేరు లేదనేది మరో ప్రశ్న. ఇది దగా కాదా? మోసం కాదా? ఇది స్కాం కాదా? అని అడుగుతున్నా.

ఇది దగా చేయడం కాదా?:

కాల్ లెటర్ జారీ చేస్తే ఉద్యోగం వచ్చినట్లు కాదని ఇప్పుడు అంటున్నారు. మరి 1:1 పద్ధతి ఉద్దేశం ఏమిటి? 1:5 లేక 1:10 పిలిచి ఉంటే వారు చెప్పేది నిజమే అనుకునే వాళ్లం. కానీ 1:1 పద్ధతిలో పిలిచి సర్టిఫికెట్లు అన్నీ జెన్యూన్ అని తేలిన తర్వాత ఉద్యోగం ఎందుకు ఇవ్వడం లేదు? రిజెక్టు లిస్టులో ఎందుకు పెట్టడం లేదు? 1:1 పద్ధతిలో పిల్చి, అన్నీ సరిగ్గా ఉన్నా కూడా ఉద్యోగం ఇవ్వకపోవడం అంటే దగా చేయడం కాదా? అన్ని సర్దుబాట్లు అన్ని జీవోలు చూసిన తర్వాతే మార్కులు, ర్యాంకులు, రిజర్వేషన్లు అన్ని చూసిన తర్వాతే 1:1 పద్ధతిలో సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి బాగున్నా కూడా ఉద్యోగం రాలేదు. మరి సర్దుబాటు జరిగింది అంటే ఎవరి కోసం జరిగింది? మళ్లీ సర్దుబాటు అంశం ఎందుకొచ్చింది? రూల్ నెం:20 ప్రకారం మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్‌ను కన్సిడర్ చేశారు. మళ్లీ సర్దుబాటు ఎవరి కోసం చేశారు?.

పర్వం-3

ఒళ్లు గగ్గుర్పొడిచేలా స్పోర్ట్స్ కోటా భర్తీ:

ఇక్కడ ఉన్న (ప్రెస్‌మీట్‌లో జగన్ పక్కనే కూర్చున్న) దుర్గయ్య ఆర్చరీలో నేషనల్ గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్. అయినా ఉద్యోగం లేదు. ఈ డీఎస్సీలో భర్తీ చేసిన అసలు స్పోర్ట్స్ కోటా అనేది మామూలు స్కామ్ కాదు. దీనిగురించి వింటే వెంట్రుకలు లేచి నిలబడతాయి. నా పక్కనే ఉన్న దుర్గయ్య ఆర్చరీలో నేషనల్ గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్. ఆయన్ను 1:1 లో కాల్ లెటర్ ఇచ్చి పిలిచారు. సర్టిఫికెట్లు వెరిఫై చేశారు. కానీ ఉద్యోగం రాలేదు. ఆయనకు నేషనల్ గేమ్స్ విశాఖ, హైదరాబాద్, 2002లో ఫస్ట్ ప్లేస్ గోల్డ్ మెడలిస్ట్. తర్వాత సీనియర్స్ నేషనల్స్ జార్ఖండ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్, యూత్ స్పోర్ట్స్ కలకత్తా మూడు గోల్డ్ మెడల్స్ వచ్చాయి. అయినా ఉద్యోగం ఇవ్వలేదు. స్పోర్ట్స్ కోటాతో స్పోర్ట్స్‌మెన్ కే అన్యాయం చేశారు.

స్పోర్ట్స్‌మెన్‌కు అన్యాయం:

స్పోర్ట్స్ కోటా అన్నది పెద్ద స్కామ్. ప్రతిభ ఉన్న వారికి కాల్ లెటర్లు ఇచ్చి ఎలా పక్కన పెట్టారో చూశాం. ఇప్పుడు స్పోర్ట్స్ కోటాతో స్పోర్ట్స్‌మెన్ కి ఎలా అన్యాయం చేశారో చూద్దాం. జీవో నెం:4, జీవో నెం:47 ఇచ్చారు. చంద్రబాబునాయుడు, ఆయన కొడుకు ఇద్దరూ కలిసి స్కీమ్‌లో స్కామ్ చేశారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు డీఎస్సీ పరీక్ష రాయాల్సిన అసవరమే లేదంట!. ఇంతకు ముందు చరిత్రలో ఎక్కడా జరగలేదు. గతంలో జీవో నెం:74 ఉండేది. దాని ప్రకారం స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు కూడా డీఎస్సీ పరీక్ష రాసి క్వాలిఫై కావాలి. అప్పుడే వారు టీచర్ ఉద్యోగాలకు ఎలిజిబుల్ అవుతారు. అప్పుడే వారు పిల్లలకు మ్యాథ్స్, సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టులు విద్యార్థులకు చెప్పగలరు.

పరీక్ష వద్దట. డిగ్రీ అవసరమూ లేదట!:

చంద్రబాబునాయుడు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు డీఎస్సీ పరీక్ష రాయాల్సిన అసవరమే లేదని ఏకంగా జీవో నెం:4, జీవో నెం:47 ఇచ్చాడు. ఒక బ్యాక్ డోర్ పెట్టి ఆ బ్యాక్ డోర్ ద్వారా వారిని లోపలికి తీసుకునే కార్యక్రమం చేశాడు. గతంలో రూల్ పొజిషన్ ఎలా ఉందని జీవో నెం:74 గమనిస్తే డీఎస్సీ పరీక్షలు(ఎలిజిబులిటీ) ఖచ్చితంగా పాస్ కావాలి అని క్లియర్‌గా రాశారు. ఆ జీఓను రద్దు చేసి జీవో నెం:4, జీవో నెం:47 తీసుకొచ్చాడు. ఇంకా స్పోర్ట్స్ కోటా 2 నుంచి 3 శాతానికి పెంచాడు. అస్సలు డీఎస్సీ పరీక్ష రాయాల్సిన అవసరం లేదని జీవోలు తెచ్చాడు. రాత పరీక్షలు లేకుండా కేవలం స్పోర్ట్స్ సర్టిఫికెట్లు ఆధారంగా హిందీ, మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లిష్ ఇలా సబ్జెక్టులు బోధించడానికి డీఎస్సీ పరీక్ష రాయకుండా టీచర్ ఉద్యోగాలు ఇచ్చేశాడు. ఈ జీవోలు ఇవ్వడానికి ముందుగానే వారి వద్ద నుంచి వసూళ్ల కార్యక్రమం జరిగిపోయాయి. ఆ తర్వాతే జీవోలు జారీ చేయడం మొదలు పెట్టారు. ఇంకా కొన్ని పోస్టులకైతే ఉద్యోగం వచ్చిన తర్వాత నింపాదిగా డిగ్రీ కూడా సాధించుకోవడానికి మరో ఐదేళ్లు టైం ఇచ్చారు. డీఎస్సీ క్వాలిఫై కావాల్సిన పనిలేదు. చివరికి డిగ్రీ కూడా ఉండాల్సిన పని లేదట!. ఇవన్నీ డీఎస్సీలో పెద్ద ఎత్తున జరిగిన అవకతవకలకు నిదర్శనం.

ప్రతిభావంతుడికి ఉద్యోగం రాలేదు:

స్పోర్ట్స్ కోటా అంటే నిజమైన క్రీడా ప్రతిభకు గౌరవం ఇవ్వాలి. నా పక్కనే ఉన్న దుర్గయ్య పోలవరం ప్రాంతానికి చెందిన షెడ్యూల్డ్ ట్రైబ్ క్రీడాకారుడు. ఆర్చరీలో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారు. కానీ ఇలాంటి ప్రతిభావంతుడికి ఉద్యోగం రాలేదు.

పర్వం-4:

ఈ ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాను క్రీడాకారుల ప్రోత్సాహానికి కాకుండా ఉద్యోగాల దళారీ వ్యవస్థగా మార్చేసింది. క్రీడా ప్రతిభను పరిగణనలోకి తీసుకోలేదు. ఫలితాలను చూడలేదు. కేవలం పాల్గొన్నట్లు సర్టిఫికెట్ ఉంటే చాలు ఉద్యోగాలు ఇచ్చేశారు. ఇంటర్ డిస్ట్రిక్ట్, ఇంటర్ కాలేజీ, ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో పాల్గొన్నట్లు ఉన్న సర్టిఫికెట్ల ఆధారంగా

(మిగతా 8వ పేజీలో)

**RAJADHANI CLASSIFIEDS Ad. Call**
**9440662699, rajadhanivartalu.com**

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# డీఎస్సీ-2025 నిర్వహణపై - సీబీఐ దర్యాప్తు జరపాలి: వైయస్ జగన్ డిమాండ్

(7వ పేజీ తరువాయి)

ఉద్యోగాలు కట్టబెట్టారు.

సర్టిఫికెట్లు కూడా వీళ్లే ఇచ్చారు:

ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ పాల్గొన్న సర్టిఫికెట్లు కూడా వీళ్లే ఇచ్చారు. బాల్ బ్యాడ్మింటన్‌లో 48 మందికి, ఖోఖోలో 49 మందికి, జూడోలో 39 మందికి, సాఫ్ట్‌బాల్‌లో 38 మందికి, ఫెన్సింగ్‌లో 13 మందికి కేవలం పాల్గొన్నారనే కారణంతో ఉద్యోగాలు ఇచ్చారు. ఇందులో మరో ఆసక్తికరమైన విషయం ఉంది. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్. జూడో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నారా లోకేష్ తోడల్లుడు, విశాఖ ఎంపీ భరత్. వీళ్లే సర్టిఫికెట్లు ఇస్తారు. వీళ్లే వాటిని ధ్రువీకరిస్తారు.

దుర్గయ్య విషయంలో ఏమన్నారు?:

అన్ని అర్హతలున్నా నా పక్కనే కూర్చున్న దుర్గయ్య గారికి మాత్రం ఉద్యోగం రాలేదు. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తి. 1:1 పద్ధతిలో కాల్ లెటర్ కూడా పొందారు. అప్‌లోడింగ్ సరిగా చేసినా ఉద్యోగం ఇవ్వలేదు. కారణం అడిగితే సిల్వర్ మెడల్ వివరాలు అప్‌లోడ్ చేశారట. గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తి సిల్వర్ మెడల్ ఎందుకు అప్‌లోడ్ చేస్తాడు? కేవలం పాల్గొన్న వారికి ఉద్యోగాలు ఇచ్చి, గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తిని పక్కన పెట్టడం ఎంతటి అన్యాయం? ఇది నిజమైన క్రీడాకారులకు జరిగిన అవమానం కాదా?

ఇది స్కామ్ కాకపోతే మరేమిటి?:

క్రీడాకారుల పేరుతో జరుగుతున్నది ఒక పెద్ద స్కామ్. ముందు తమ వారికి ఉద్యోగాలు వచ్చేలా జీవో నెం:4, జీవో నెం:47 తీసుకొచ్చారు. డీఎస్సీ పరీక్ష రాయకుండానే అవకాశాలు కల్పించారు. 'సర్టిఫికెట్లు మేమే ఇస్తాం' అంటూ తమ అనుచరులను లోపలికి పంపించారు. పని పూర్తయిన తర్వాత జీవో నెం:23, 25, 56 ఇచ్చారు. వాటి ద్వారా అంతకు ముందు జారీ చేసిన జీఓ నెం:4, 47 రద్దు చేశారు. అయ్యా చంద్రబాబు గారూ, మీరు తీసుకొచ్చిన జీవో నెం:4, 47 ఎందుకు రద్దు చేశారు? మీరు అనుకున్నట్లు వాటి ద్వారా పని చేశారు కాబట్టే కదా? వాటి అవసరం తీరిపోయింది కాబట్టే కదా? సెలెక్ట్ అయిన అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తే, ఇంటర్ కాలేజీలు, ఇంటర్ యూనివర్సిటీలు, ఇంటర్ డిస్ట్రిక్ట్ స్థాయిలో పాల్గొన్నందుకు 270 మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చినట్లు కనిపిస్తోంది. వీరిలో చాలా మందికి పతకాలు కూడా లేవు.

యూనివర్సిటీలు–సర్టిఫికెట్లు:

పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఆంధ్ర వర్సిటీ నుంచి 37, ఎస్వీ వర్సిటీ నుంచి 31, నాగార్జున యూనివర్సిటీ నుంచి 28, ఆదికవి నన్నయ్య వర్సిటీ నుంచి 19, రాయలసీమ వర్సిటీ నుంచి 15, ఎస్కేయూ నుంచి 14, యోగి వేమన వర్సిటీ నుంచి 7, డాక్టర్ అంబేద్కర్ వర్సిటీ నుంచి 4, సంస్కృత వర్సిటీ నుంచి 2, మిగతా వర్సిటీల నుంచి ఒక్కో సర్టిఫికెట్ ఇచ్చారు. ఎందుకంటే వీసీలు కూడా వీరి మనుషులే.

ఏయే కేటగిరీల్లో ఎందరికి ఉద్యోగాలు:

ఇంకా ఇంటర్ కాలేజీల పోటీలో పాల్గొన్నట్లు చూపి 99 మందికి టీచర్ ఉద్యోగాలు దక్కాయి. మెడల్స్, ట్రోఫీలు రాకపోయినా కేవలం పార్టిసిపేషన్ చేసినందుకు 86 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. మరోవైపు ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలకు సంబంధించి 59 మందికి ఉద్యోగాలు వస్తే, అందులో పార్టిసిపేట్ చేసినందుకే 18 మందికి ఇచ్చారు. జిల్లా తరపున ఆడితే చాలు, గెలుపుతో సంబంధం లేకుండా కేవలం పార్టిసిపేట్ చేసినందుకు ఉద్యోగాలు ఇచ్చారు.

ఒక్కో ఉద్యోగానికి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షలు:

ఇంతటితో ఆగలేదు. స్పోర్ట్స్ కోటా పోస్టులను ఒక్కొక్కటి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు బేరసారాలు చేసినట్లు వీడియోలు కూడా బయటకు వచ్చాయి. (అంటూ ప్రెస్‌మీట్‌లో ఆ వీడియో, ఆడియోను ప్రదర్శించారు). ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లోగోను డీపీ (డిస్‌ప్లే పిక్చర్)గా పెట్టుకొని ఒక అభ్యర్థితో జరిగిన సంభాషణ కూడా బయటపడింది.

నామమాత్రంగా కేసు:

విషయం బయటకు రాగానే నామమాత్రంగా కేసు నమోదు చేసి, స్టేషన్ బెయిల్‌తో వదిలేశారు. ఇవన్నీ చూస్తుంటే స్పోర్ట్స్ కోటా పేరుతో జరిగినది పారదర్శక నియామక ప్రక్రియ కాదు. ఇది ఒక వ్యవస్థీకృత స్కామ్ అని ప్రజలు భావిస్తున్నారు. ఆ కేసులో చేసిన విచారణ శూన్యం. ఏ విషయాలు కూడా బయటకు రాకుండా దాచిపెట్టారు. దీనికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ గమనించండి. వీడియో కాల్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ చాలా స్పష్టంగా ఉంది. పోలీసులు తల్చుకుంటే ఆ నెంబర్ ఎవరిదో నిమిషాల్లో కనిపెట్టేస్తారు. కానీ, ఎఫ్ఐఆర్ కాపీలో ఆ నెంబర్ ఎవరిదో చెప్పకుండా, పేరు కూడా తెలపకుండా అనుమానిత వ్యక్తి అని మాత్రమే రాశారు.

ఆ అనుమానిత వ్యక్తి చాలా ముఖ్యమైన వ్యక్తి:

ఆ కేసు ప్రక్రియ కూడా చాలా ఆలస్యం చేశారు. అలా ఎందుకు అయ్యిందంటే.. ఉన్నతాధికారులతో సంప్రదింపుల వల్ల ఆలస్యం అయ్యిందంట. దీని అర్థం ఈ వీడియో కాల్ ఆషామాషీది కాదని, అనుమానిత వ్యక్తి చాలా ముఖ్యమైన వ్యక్తి అని తేలిపోతుంది కదా?. స్పోర్ట్స్ కోటాలో టీచర్ ఉద్యోగాల భర్తీ వ్యవహారం వెనుక పెద్ద తలకాయలు ఉన్నాయని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. మరో పక్క ఎమ్మెల్యేలు, ఎంపీలు డీల్ చేస్తున్నారు అది వేరే విషయం అనుకోండి. ఇంకా అన్నింటి కంటే ఆశ్చర్యకరమైన విషయం ఏంటో తెలుసా.. బలమైన సెక్షన్లు పెట్టి గట్టిగా విచారణ చేయకుండా, కేవలం స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించేశారు. ఇది అన్నింటికంటే దారుణం, ఆశ్చర్యం.

చంద్రబాబు పాలనంతా లీక్‌ల మయం:

అసలు చంద్రబాబు అడ్మినిస్ట్రేషన్ ఎలా ఉంటుందంటే.. చిన్న ఉదాహరణ చెబుతా..

1995లో టెన్త్ క్లాస్ పేపర్ లీక్, – 1996లో ఎంసెట్ ఇంజినీరింగ్ పేపర్ లీక్, – 1997లో ఇంటర్మీడియట్ పేపర్స్ లీక్, – 2017లో టెన్త్ సైన్స్ పేపర్ లీక్, – 2019లో టెన్త్ పేపర్ లీక్, – 2025లో బీఈడీ పేపర్ లీక్, – 2025లో టెన్త్ మ్యాథ్స్ పేపర్ లీక్. ఇప్పుడు డీఎస్సీ. టీచర్ల రిక్రూట్‌మెంట్ పేపర్ల లీక్. ఇదీ చంద్రబాబు హిస్టరీ. ఏదైనా డబ్బులు సంపాదించడం ఎలా? అందుకోసం పేపర్లు ఎలా లీక్ చేయాలి?. ఎలా సొమ్ము చేసుకోవాలి? అనేదే చంద్రబాబు విధానం. అదే ఆయన చరిత్ర.

ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్నారు:

ఇలాంటివన్నీ ఎత్తి చూపితే చంద్రబాబుకు మాత్రం నరాలు తెగిపోయేంత బీపీ. ఒక్కోసారి నాకే భయమేస్తుంది.. ఏమైనా పోతాడేమోనని.. ఎప్పుడైనా పొరపాటున చంద్రబాబు నిద్రపోయేటప్పుడు ఎవరైనా తలుపుకొట్టి మావిగన్ అంటే మనిషి ఏమైపోతాడోనని ఒక్కోసారి నాకే భయమేస్తది. నరాలు తెగిపోయేంత బీపీ. అందుకే ప్రశ్నించిన వారిపై కేసులు, అరెస్టులు, భయపెట్టడం. చంద్రబాబు పాలనలో ఇది రొటీన్.

కాక్రోచ్‌లు లేస్తాయి:

అయ్యా చంద్రబాబు గారూ. ఇప్పుడు జెన్ జీలో ఉన్నాం. జెన్ ఆల్ఫా కూడా వచ్చేసింది. నవ్వు ఈ మాదిరిగా తప్పు చేసినాక ఒప్పుకోకుండా ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలు చేస్తే కాక్రోచ్‌లు లేస్తాయి. గుర్తు పెట్టుకో చంద్రబాబూ.. ఆంధ్ర రాష్ట్రంలో మేము కూడా కాక్రోచ్ అనుకో.

మళ్లీ చెబుతున్నాం. సీబీఐ దర్యాప్తు జరగాలి:

ఇన్ని పక్కా ఆధారాలు ఉన్నాయి కాబట్టే సీబీఐ దర్యాప్తును అడుగుతున్నాం. లోతుగా వెళ్తే మరిన్ని విషయాలు కూడా బయటకు వస్తాయి. విద్యా శాఖ మంత్రి సాక్ష్యాత్తూ చంద్రబాబు కొడుకు ఉన్నాడు కాబట్టి ఈ తప్పులపై విచారణ చేయడానికి చంద్రబాబు ముందుకు రాడు సరి కదా.. ఈ తప్పులపై ఎదురు దాడి చేస్తూ, తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు కాబట్టి, కచ్చితంగా సీబీఐ ఎంక్వైరీ కావాలి.

అధికారంలోకి రాగానే న్యాయం చేస్తాం:

వారం క్రితం డీఎస్సీ అభ్యర్థులంతా నా వద్దకు వచ్చినప్పుడు వారి తరఫున న్యాయ పోరాటంలో కచ్చితంగా వాళ్లకు తోడుగా ఉంటామని చెప్పాం. ఒకవేళ అప్పటికీ వారికి న్యాయం జరగకపోతే.. మేము అధికారంలోకి రాగానే ఒక కమిషన్ వేస్తాం. రీ వెరిఫై చేస్తాం.. అన్యాయం జరిగిన వారికి న్యాయం చేస్తాం. తప్పు చేసిన వారిని శిక్షిస్తామని ఇంతకు ముందే చెప్పాను.

శుక్రవారం (12వ తేదీ) నియోజకవర్గాల్లో నిరసనలు:

రేపు (శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ స్థాయిలో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనపై నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నాం. దగా పడిన మహిళలు, దగా పడిన రైతులు, దగా పడిన పిల్లలు ఇలా.. దగా పడిన ప్రతీ వర్గాన్ని కలుపుకుంటూ రేపు (12వ తేదీ) ప్రతి నియోజకవర్గం స్థాయిలో ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చాం.

డీఎస్సీపైనా ప్రస్తావన:

అందులోనే డీఎస్సీ అంశాన్ని కూడా ప్రస్తావించబోతున్నాం. పరీక్ష నిర్వహణలో అక్రమాల వల్ల జరిగిన నష్టాన్ని ఎత్తిచూపుతూ డీఎస్సీ ప్లకార్డులు పట్టుకొని ప్రదర్శిస్తాం. చంద్రబాబు మేనిఫెస్టోలో చేసిన సూపర్ సిక్స్‌లు, సూపర్ సెవెన్ మోసాలే కాకుండా, చంద్రబాబు–పవన్ కళ్యాణ్ ఫొటోలతో ఇచ్చిన బాండ్లతో పాటు డీఎస్సీలో జరిగిన మోసాలు, అన్యాయాలు, దగా, స్కామ్‌ను చూపిస్తూ, ప్రజలకు సంఘీభావంగా దగా పడిన రైతులు, మహిళలు, పిల్లలు, నిరుద్యోగులు అందరూ పాల్గొంటారు. ప్రతి నియోజకవర్గంలో నిరసన ర్యాలీలు గట్టిగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నాం.

మీడియా ప్రశ్నలకు బదులిస్తూ..:

తప్పు ఒప్పుకోకపోతే.. ఫలితం తప్పదు:

నేను చెప్పినవన్నీ ఎవర్నీ వ్యక్తిగతంగా విమర్శించాలనో, లేకపోతే ఎవరినో ఎత్తి చూపించాలనో కాదు. ప్రతి విషయంలోనూ ఆధారాలతో సహా, వాస్తవాలు, గణాంకాలతో సహా వివరించడం జరుగుతోంది. వాస్తవాలు అంత క్లియర్‌గా ఉన్నప్పుడు సమాధానాలు చెప్పాల్సిన చోట సమాధానం చెప్పకపోగా ఎదురుదాడి చేస్తూ తప్పు జరగనట్టుగా, అబద్ధాన్ని కప్పి పుచ్చుకునే కార్యక్రమం చేస్తే.. అది ఏరోజుకైనా దేవుడు కూడా హర్షించడు, ప్రజలూ హర్షించరు. కచ్చితంగా మొట్టికాయలు వేస్తారు. చంద్రబాబుకు అదే జరుగుతుంది.

కోట్లాది కాక్రోచ్‌ల్లో జగన్‌కూడా ఒకరవుతారు:

కాక్రోచ్ పార్టీనా, ఇంకోటా అనేది పక్కన పెడితే.. వీళ్లంతా యువత. వీళ్లకు న్యాయం చేయకపోతే గవర్నమెంట్ ఏం చేస్తున్నట్టు? గవర్నమెంట్ ఇన్ని తప్పులు చేస్తున్నప్పుడు ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

జెన్ జీ ఇందులో భాగమే. వారి ఆశలను నువ్వు నిర్దాక్షిణ్యంగా నలిపేస్తే ఆటోమేటిక్‌గా, కోట్ల మంది కాక్రోచ్‌లు వస్తారు. అందులో తానూ ఒకడినవుతానని శ్రీ వైయస్ జగన్ వివరించారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan